మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 27 ఆదివారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 41

Navabhoomi daily fallows..




# వలసదారులు వెనక్కి

- అమెరికా నుంచి ఇంటిబాట పట్టిన 90 వేల మంది భారతీయులు
- సుమారు 29 లక్షల మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు
- అక్రమ వలసదారులతో నిండిన తొలి విమానం భారత్‌కు రాక
- తిరిగి వచ్చిన వారిలో ఎక్కువ మంది గుజరాతీలు, మరాఠీ, మలయాళం, పంజాబీ, తమిళ్, తెలుగు ప్రజలు

2





వాషింగ్టన్-నవభూమిబ్యూరో
2024 నవంబర్ 5న జరుగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రధానాంశమైన అక్రమ వలసదారుల వేట ప్రారంభమైంది. అమెరికాలో ఉంటున్న సుమారు 29 లక్షల మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు పంపిం చేస్తున్నారు.
ఇందులో భాగంగా భారతదేశానికి చెందిన సుమారు 92 వేల మందిని వెనక్కుపంపు తున్నారు. అక్రమ వలసదారులతో నిండిన తొలి విమానం రెండు రోజుల కిందట ఇండియా చేరింది. యూఎస్ డిపార్ట్ ఆఫ్ హెూంల్యాండ్ (డీహెచ్ఎస్) తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 22న ప్రత్యేక విమానంలో తొలి విడతగా అక్రమ వలసదారులను వెనక్కిపంపా రు. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టింది అమెరికా. ఇలా తిరిగి వచ్చిన వారిలో ఎక్కువ మంది గుజరాతీలు, మరాఠీ, మలయాళం, పంజాబీ, తమిళ్, తెలుగు ప్రజలు ఉన్నారు.
'చట్టబద్ధత లేకుండా అమెరికాలో ఉంటున్న భారతీయ పౌరులను వెనక్కి పంపాలని నిర్ణయించుకున్నాం. వలస వచ్చిన ప్రజలు

## మైనార్టీల హక్కుల పరిరక్షణకు
# బంగ్లాదేశ్‌లో హిందువుల భారీ ర్యాలీ

- చటోగ్రామ్‌లో సనాతన జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో ర్యాలీ
- వేలాదిమంది వీధుల్లోకి..జనసంద్రమైన రహదారులు
- యూనస్ సారథ్యంలోని ప్రభుత్వం ముందు 8 డిమాండ్లు
- వాటిని నెరవేర్చే వరకు వీధుల్లో నిరసన..మంచ్ హెచ్చరిక



**ఢాకా-నవభూమిబ్యూరో:** రాజకీయ అనిశ్చితి కొనసాగుతోన్న బంగ్లాదేశ్ లో హిందువుల భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. మైనార్టీల హక్కుల పరిరక్షణ కోసం వేలాదిమంది వీధు ల్లోకి వచ్చారు.చటోగ్రామ్‌లో సనాతన జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. అలాగే మహ్మద్ యూనస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వం పలు డిమాండ్లు ఉంచారు. ఈ మేరకు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో తాత్కాలిక ప్రభుత్వం ముందు ఎనిమిది డిమాండ్లు ఉంచారు. వాటిని నెరవేర్చే వరకు వీధుల్లో తమ నిరసన కొనసాగుతుందని కొందరు హిందూ ఉద్యమకారులు పేర్కొన్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కొద్దినెలల క్రితం బంగ్లాలో హింసాత్మక ఘర్షణలు జరిగాయి. దాంతో అప్పుడు షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ అధికారాన్ని కోల్పోయింది. హసీనా రాజీనామా చేసి, దేశాన్ని భారత్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది. ఎన్నికల జరిగే వరకు యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పాలన కొనసాగిస్తోంది.

## బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళనపై
# పోలీసు శాఖ సీరియస్

- శాఖాపరమైన చర్యలకు తెలంగాణ పోలీసు శాఖ ఆదేశం!
- సెలవులపై పాత పద్ధతిని అమలు చేస్తామని చెప్పినప్పటికీ
- మళ్లీ ఆందోళనకు దిగడంపై డీజీపీ జితేందర్ ఆగ్రహం
- పోలీసు శాఖలో క్రమశిక్షణ ఉల్లంఘనను సహించమన్న డీజీపీ

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
రాష్ట్రవ్యాప్తంగా ఒకే పోలీసు విధానం అమలు చేయాలంటూ బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన చేయడం సంచలనంగా మారింది. దీనిపై తెలంగాణ పోలీస్ డిపార్ట్‌మెంట్ సీరియస్‌గా ఉంది. సెలవులపై పాత పద్ధతిని అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనకు దిగడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో పోలీసు



# సరస్వతి పవర్ భూముల్లో అధికారుల సర్వే

- పవన్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం
- 'పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సర్వే
- సరస్వతి పవర్ సంస్థ భూముల్లో అటవీశాఖ భూములున్నాయా?
- ఉంటే విస్తీర్ణం వివరాలపై నివేదిక కావాలంటూ అటవీ, పర్యావరణ శాఖను వివరాలు కోరిన డిప్యూటీ సీఎం పవన్

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** సరస్వతి పవర్ సంస్థ భూముల వ్యవహారంపై డిప్యూటీ సీఎం ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలింది. 'పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీశాఖ భూములు ఏమైనా ఉన్నాయా?
ఉంటే వాటి విస్తీర్ణం ఎంత ఉందో పేర్కొంటూ నివేదిక ఇవ్వాలి' అని ఉపము ఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అటవీ పర్యావరణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది శనివారం దాచేపల్లి, మాచవరం మండ లాల్లో సర్వే నిర్వహిస్తు న్నారు.
సరస్వతి పవర్ సంస్థకు ఉన్న 1,515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే సమాచారం వెలుగుచూసిన నేపథ్యంలో పవన్‌కల్యాణ్

## ప్రిన్సిపల్‌తో పాటు
# నాన్న కూడా కొట్టాడు

- తీవ్ర మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య
- సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో ఘటన
- కాపీ కొడుతున్న 8వ తరగతి విద్యార్థిని కొట్టి, తండ్రికి ఫిర్యాదు చేసిన ప్రిన్సిపాల్
- తోటి విద్యార్థుల ముందే తండ్రి కూడా కొట్టడంతో విద్యార్థి మనస్థాపం,ఆత్మహత్య



2

**గజ్వేల్-నవభూమిప్రతినిధి:** కాపీ కొట్టావంటూ ప్రిన్సిపల్ కొట్టడంతోపాటు తండ్రికి చెప్పగా.. అతను వచ్చి తోటి విద్యార్థుల ముందు తనను కొట్టాడని భరించలేని ఓ విద్యార్థి తీవ్ర మనస్తాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శభాష్ గూడెం గ్రామానికి చెందిన 13 ఏళ్ల విద్యార్థి స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ఓ పరీక్షలో కాపీ కొడుతున్న విద్యార్థిని గమనించి అతన్ని కొట్టడంతోపాటు తండ్రికి ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ విద్యార్థి తండ్రి పాఠశాలకు వచ్చి తోటి విద్యార్థుల ఎదుట కొట్టాడు.
ప్రిన్సిపల్‌తోపాటు తండ్రి కూడా చేయిచేసుకోవడాన్ని జీర్ణించుకోలేని ఆ

## ఝార్కండ్ ఎన్నికల బ్రాండ్ అంబాసిడర్‌గా
# ఎంఎస్ ధోనీ

- ఓటర్లలో ఓటుహక్కుపై చైతన్యం కలిగించేందుకు ధోనీ కృషి
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు అవగాహన కార్యక్రమంలో
- ఫొటోను ఈసీ వినియోగించుకునేందుకు సమ్మతి
- చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రవికుమార్ వెల్లడి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో: త్వరలోనే ఝార్కండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఝార్కండ్ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ వ్యవహరించనున్నారు. ఈమేరకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రవికుమార్ తెలిపారు.
'అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో తన ఫొటోను ఈసీ వినియోగించుకునేందుకు ధోనీ సమ్మతి తెలిపారు. ఇతర వివరాలపై త్వరలోనే ఆయనతో సంప్రదింపులు జరుపుతాం. ఓటర్లలో ఓటుహక్కుపై చైతన్యం కలిగించేందుకు ధోనీ కృషి చేస్తారని

# కలకలం రేపుతున్న శిశు విక్రయాలు

- నరసారావుపేటలో 9నెలల శిశువు విక్రయం
- తన సంతానాన్ని పోషించలేనంటూ ఓ మహిళ ఆటోడ్రైవర్‌కు లక్షరూపాయలకు విక్రయం
- కలెక్టర్‌కు ఆకాశరామన్న పేరిట గుర్తు తెలియని వ్యక్తి లేఖ
- కలెక్టర్ ఆదేశంతో విచారణ చేపట్టిన పోలీసులు

2



**నరసారావుపేట-నవభూమిబ్యూరో:** పల్నాడు జిల్లా నరసారావుపేటలో శిశువుల విక్రయం కలకలం రేపింది. నరసారావు పేటలో తొమ్మిది నెలల క్రితం ఓ ఆడశిశువును విక్రయించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు, ఐడీడీఎస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక నిమ్మతోటకు చెందిన ఓ మహిళకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు సంతానం. ఆమె నాలుగో సారి గర్భం దాల్చిన సమయంలో పిల్లలను పోషించలేనని.. ఓ ఆసుపత్రిలో పనిచేసే ఆయా సాయంతో విజయవాడకు చెందిన ఓ ఆటో డ్రైవర్‌కు రూ.లక్షకు కుమార్తెను విక్రయించింది. మధ్యవర్తిగా ఉన్న ఆయా కమీషన్‌గా రూ.20 వేలు తీసుకున్నట్టు సమాచారం.ఈ వ్యవహారంపై గుర్తు తెలియని వ్యక్తి ఆకాశ రామన్నపేరుతో ఇటీవల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. దీనిపై దర్యాప్తు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లేఖ ఆధారంగా మహిళా పోలీసుస్టేషన్ సీఐ సుభాషిణి శుక్రవారం విచారణ చేపట్టారు. నరసారావుపేట నిమ్మతోట ప్రాంతానికి చెందిన ముగ్గురు మహిళలు కొన్నేళ్లుగా శిశువులను విక్రయిస్తున్నారని ఆరోపణలు వస్తున్నట్లు సీఐ తెలిపారు. ఇందులో ఓ మహిళ చౌక

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థ
# ఇక గాడిలో..

- ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాల వల్ల కొంతమేర తగ్గిన ద్రవ్యోల్బణం
- తిరిగి పుంజుకుంటున్న ప్రపంచ ఆర్థికవ్యవస్థ
- కోవిడ్ సమయంలో అధిక రుణాలు తీసుకోవడం వల్లే ద్రవ్యలోటు నియంత్రణ కోల్పోయిన దేశాలు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** గత కొన్నేళ్లుగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రపంచ ఆర్థికవ్యవస్థ త్వరలోనే గాడిలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆర్థికశాఖ మంత్రి మీడియా నుద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ దేశాలు, బహుపాక్షిక ఆర్థికసంస్థల మధ్య ఆర్థిక సమన్వయం పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆర్థికవ్యవస్థకు మంచి రోజులు రానున్నాయని ఆమె పేర్కొన్నారు.
"ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్, ప్రపంచబ్యాంకు సంయుక్తంగా నిర్వహించిన చర్చలతో ప్రపంచ ఆర్థికవ్యవస్థ గాడిలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రపంచదేశాలు భావిస్తున్నాయి. ఫండ్, కేంద్ర బ్యాంకులు, వివిధ సంస్థలు, ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాల వల్ల ద్రవ్యోల్బణం కొంతమేర తగ్గింది. దీనివల్ల ప్రపంచ ఆర్థికవ్యవస్థ తిరిగి పుంజుకుంటుంది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థికవ్యవస్థల్లోనూ వృద్ధి శాతం పెరుగుతోంది. అయితే ఈ విషయంలో దేశాలన్నీ మరింత జాగ్రత్త వహించాలి. ఎందుకంటే ఆర్థికవ్యవస్థలు స్థిరంగా ఉన్నాయి కానీ, వెంటనే పుంజుకునేలా లేవు" అని నిర్మలా సీతారామన్ అన్నారు. కొవిడ్ మహమ్మారి, పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణ ప్రభావం ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలపై ఎక్కువగా ఉందని ఆమె పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో ప్రపంచదేశాలు అధికంగా రుణాలు తీసుకోవడం

# సన్న వడ్లకు రూ. 500 బోనస్

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..!
- ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమి కేటాయింపు
- మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్
- ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. మరో రెండు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో కేబినెట్ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై కేబినెట్ చర్చించింది. ఇప్పటి వరకు వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది.
ముఖ్యంగా ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమికేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసేందుకు మంత్రి మండలి అంగీకరించింది. అలాగే, హన్మకొండ , వరంగల్ జిల్లాల పరిధి పెంపునకు ఆమోదం తెలిపింది. ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు గ్రీనిసిగ్నల్ ఇచ్చింది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన రిపోర్ట్‌పై చర్చించిన కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.
లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని, రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే భేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. మంత్రి సూచనల ప్రకారం యాప్‌లో కొన్ని మార్పులు చేసి వొచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి

## నాణ్యతలేని
# మందుల చెలామణి

- సీడీఎస్‌సీవో నాణ్యతా పరీక్షల్లో విఫలమైన 49 మందులు
- ఈ జాబితాలో కాల్షియం 500 ఎంజీ, విటమిన్ డీ3 టాబ్లెట్స్
- 1 శాతం మందులు నాణ్యంగా లేవన్న సీడీఎస్‌సీవో చీఫ్

2



**న్యూఢిల్లీ-నవభూమి:** ఔషధాల నాణ్యతా పరీక్షలకు సంబంధించిన సెప్టెంబర్ నెల రిపోర్ట్‌ను సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీవో) ప్రచురించింది. మొత్తం 3000 ఔషధాలను పరీక్షించగా 49 ఔషధ ఉత్పత్తులు అవసరమైన ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడించింది. నాణ్యతా పరీక్షలో విఫలమైన మందుల జాబితాలో లైఫ్ మ్యాక్స్ క్యాన్సర్ ల్యాబొరేటరీస్ తయారు చేసే కాల్షియం 500 ఎంజీ, విటమిన్ డీ3 250 ఐయూ

## అనంతపురం జిల్లాలో
# ఘోర రోడ్డు ప్రమాదం

- టైరు పగిలి అదుపు తప్పిన కారు..లారీకి ఢీ
- అనంతపురం వాసులైన ఆరుగురి దుర్మరణం



**శింగనమల-నవభూమి:** అనంతపురం జిల్లాలో శనివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద లారీని కారు ఢీకొంది. టైరు పగిలి అదుపుతప్పిన కారు.. ఎదురుగా వస్తున్న లారీనీ ఢీకొట్టడంతో నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో కారులోని ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరంతా తాడిపత్రిలో నగర కీర్తన వేడుకలో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా అనంతపురానికి చెందిన సంతోష్, షణ్ముక్, వెంకన్న, శ్రీధర్, ప్రసన్న, వెంకీగా గుర్తించారు.

తెలంగాణలో బాలకృష్ణ స్టూడియో 6

అవినీతి పరులపై చర్యలు తప్పవు 2
- టీపీసీసీ నేత మహేశ్‌కుమార్‌గౌడ్

షర్మిల పీసీసీ పదవి అవుట్? 2

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

2 హైదరాబాద్
ఆదివారం
27 । అక్టోబర్ । 2024


# అర్ధరాత్రి బాలికల హాస్టల్‌లోకి యువకుడు.. ఆ తరువాత ఏం చేశాడంటే




**భూపాలపల్లి:-నవభూమి:** ఆకతాయిల ఆగడాలు శృతిమించుతున్నాయి. బాలికలు ఉండే హాస్టళ్లలోకి దుండగులు చొరబడుతున్నారు. వసతి గృహాల్లో సరైన భద్రత చర్యలు లేవనేదానికి పలు ఘటనలు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తున్నాయి. తాజాగా భూపాలపల్లి జిల్లాలో ఇలాంటి ఘటనే మరోటి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల మండల కేంద్రంలోని బాలికల హాస్టల్‌లోకి.. శుక్రవారం రాత్రి ఓ యువకుడు చేతిలో కేక్ పట్టుకుని ప్రవేశించాడు. ఆ సమయంలో వసతి గృహం సెక్యూరిటీ, హాస్టల్ సిబ్బంది ఎవరూ లేకపోవడం గమనార్హం. యువకుడి రాకను గమనించిన బాలికలు అరిచారు. అప్రమత్తమైన స్థానికులు హాస్టల్ వద్దకు పరిగెత్తుకుంటూ వచ్చారు. అయితే వారిని గమనించిన ఆగంతకుడు అక్కడి నుంచి పారిపోయాడు. గుర్తు తెలియని వ్యక్తి హాస్టల్‌లోకి ప్రవేశించడంపై బాలికలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేశారు. విషయాన్ని వారి తల్లిదండ్రులకు చెప్పారు.

తాజా ఘటనతో హాస్టల్‌లో భద్రతపై తీవ్ర ఆందోళనలు చెలరేగుతున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. హాస్టల్ వార్డెన్ సహా పలువురిని విచారిస్తున్నారు. బాలికల హాస్టల్‌కు రక్షణగా ఉండాల్సిన వారు ఎక్కడికి వెళ్లిపోయారని ఆరా తీస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుంటామని, విద్యార్థినులు భయపడొద్దని ధైర్యం చెబుతున్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా.. హాస్టల్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



## మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే బీఆర్ఎస్ కనుమరుగు.. ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**యాదాద్రి:-నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని అడ్డుకుంటే ఉమ్మడి రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. శనివారం ఆయన ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎక్స్‌క్లూజివ్‌గా మాట్లాడారు. మూసీ నదిలో కలిసే వ్యర్థాలు, కలుషితాలతో పరివాహక ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని అన్నారు. 'పదేళ్లుగా అధికారంలో ఉండి బీఆర్ఎస్ మూసీ ప్రక్షాళన ఎందుకు చేయలేదు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పండే పంటలు విషతుల్యంగా మారాయి. మురికితో కుల వృత్తులు దెబ్బతిన్నాయి. ఎన్జీటీ ప్రశ్నించాకే మాజీ మంత్రి కేటీఆర్.. ఎస్టీపీ ప్లాంట్ పెట్టారు. మా చిన్నతనంలో మూసీలో ఈత కొట్టేవాళ్ళం. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఒక్క నకిరేకల్ నియోజకవర్గంలోనే మూసీలోని నీటితో 80 శాతం పంటలు సాగవుతున్నాయి. సీఎం రేవంత్ గొప్ప ప్రయత్నాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే భవిష్యత్‌లో హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో బీఆర్ఎస్ కనుమరుగవడం ఖాయం. కేటీఆర్ ఎస్టీపీ ప్లాంట్ పెడితే పిల్లాయిపల్లికి మూసీలో మురుగు నీరు ఎలా వచ్చింది. ఎస్టీపీ ప్లాంట్‌తో నీరు శుద్ధి చేస్తే ఆ నీటిని తాగాలని కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా. నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ చేసింది శూన్యం" అని ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు.

**సీయోల్ నగరంలా అభివృద్ధి..** మూసీ ప్రక్షాళన చేయాలన్న కాంగ్రెస్ సర్కార్ నిర్ణయాన్ని వ్యతిరేకించడం తగదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అడ్డుపడటం సరికాదన్నారు. 'సీయోల్ నగరంలా మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారు. ప్రజా సంక్షేమం కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరూ కలిసి రావాలి" అని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావులే కాదు వారి తాతలు దిగొచ్చి, అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన చేయాలన్న డిమాండ్‌తో యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం మానాయకుంట- గురిజాల మధ్య ఉన్న మూసీ బ్రిడ్జి వద్ద ఈ నెల 27న నిర్వహించే బహిరంగ సభకు స్థలాన్ని శుక్రవారం పరిశీలించి, విలేకరులతో మాట్లాడారు. తన చిన్నతనంలో మూసీ నీటిని తాగేవారమన్నారు. అలాంటి నీరు ఇప్పుడు కలుషితమై, ఆ నీటితో పండించిన పంటలు తినలేని దుస్థితి ఏర్పడిందన్నారు. మూసీ ప్రక్షాళన వద్దనే బీఆర్ఎస్ నాయకులు వారి ప్రభుత్వంలో మూసీ ప్రక్షాళనకు రూ.25వేల కోట్లు కేటాయించి, మూసీ రివర్ ప్రాజెక్టును ఏర్పాటుచేసి దానికి సుధీర్‌రెడ్డి చైర్మనగా ఎందుకు చేశారని ప్రశ్నించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్-నవభూమి:** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ తీవ్రంగా స్పందించారు. రాజకీయ నేతలు తమకు ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తు న్నారని మండిపడ్డారు. శుక్రవారం ఢిల్లీ వెళ్లిన కేఏ పాల్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయించే నేతలపై కోర్టులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా చేయాలని న్యాయస్థానాలను కేఏ పాల్ కోరారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు జీతాలు కూడా ఇవ్వకూడదని అన్నారు. అలా చేస్తేనే ప్రజాప్రతినిధులు పార్టీ మారేందుకు ఆలోచిస్తారని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం పార్టీ మారిన వారిని డిస్క్వాలిఫై చేయాలని కోరారు. పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా కేఏ పాల్ ముందు నుంచే పోరాటం చేస్తున్నారు. పార్టీ ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయాలని ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ కూడా వేశారు. దానిపై శుక్రవారం విచారణ జరగ్గా.. నవంబర్ 4వ తేదీకి వాయిదా పడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 4వ తేదీన తుది తీర్పు వస్తుందని భావిస్తున్నానని తెలిపారు. గతంలో బీఎస్పీ ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహించిన ఘటనలో ఇందిరా గాంధీపై అనర్హత వేటు పడిందని గుర్తు చేశారు. మరోసారి ఎవరూ పార్టీలు మారకుండా ఉండాలంటే ఈ ఎమ్మెల్యేలపై వేటు పడాలని అన్నారు.

## బెటాలియన్ కానిస్టేబుళ్ల..

**(1వపేజీ తరువాయి)** బెటాలియన్స్‌లో ఆందోళన చేసిన వారిపై చర్యలకు రంగం సిద్ధం చేసింది. వారిపై శాఖపరమైన చర్యలకు సిద్ధమైంది. పోలీసు శాఖలో క్రమశిక్షణ ఉల్లంఘనను సహించమని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తుల హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఏదేమైనా క్రమశిక్షణ గల ఫోర్స్‌లో ఉండి ఆందోళనలు చేయడం సరికాదని అన్నారు. ఎంతోకాలం నుంచి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ సజావుగా సాగుతోంది. మన దగ్గర ఉన్న రిక్రూట్మెంట్ వ్యవస్థనే అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. పోలీసులు ఆందోళన చేయడం క్రమశిక్షణ ఉల్లంఘనే అని స్పష్టం చేశారు.

పోలీసులు విధులను బహిష్కరించడం, రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయడం తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘన చర్యగా భావిస్తున్నామని.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించకూడదని పోలీసు శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఆందోళనలు చేసిన కానిస్టేబుళ్లపై ఈ రెండు చట్టాల ప్రకారం చర్యలకు ఆదేశాలిచ్చారు.

## సన్న వడ్లకు రూ. 500 బోనస్

**(1వపేజీ తరువాయి)** తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తామని, ఇందుకు కావలసిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యేవరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వాడుకోవాలని సూచించారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు.

# ఆమ్రపాలి పోస్టింగ్ ఎపుడు...ఎక్కడ ?



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణా రాష్ట్రంలో డైనమిక్ ఐఏఎస్ అధికారిణిగా మంచి పేరుని ఇమేజ్ ని తెచ్చుకున్న యువ అధికారిణి ఆమ్రపాలి ఎట్టకేలకు ఏపీకి షిఫ్ట్ అయ్యారు. రాష్ట్ర విభజన చట్టం మేరకు ఆమెను ఏపీకి కేంద్రం కేటాయించింది. ఈ విషయంలో ఆమె చేసుకున్న అభ్యర్ధనలు వీగిపోగా ఏపీకి ఆమె వచ్చేశారు. అయితే ఆమ్రపాలికి ఏ పోస్టింగ్ అయితే ఇప్పటిదాకా కేటాయించలేదు. ఆమె తెలంగాణాలో జీహెచ్ఎంసీ కమిషనర్ గా పనిచేశారు. తనదైన శైలిలో ఆమె పాలన చేశారు. కోటి మందిని పైగా ఉన్న మహా నగరంలో ఆమె కీలక చర్యలు ఎన్నో తీసుకున్నారు. దాంతో అక్కడ అధికార యంత్రాంగం అంతా ఫుల్ యాక్టివ్ మోడ్ లోకి వచ్చింది. సుబ్బారెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ షర్మిల! రేవ్వంత్ రెడ్డి సీఎం అయ్యాక ఆమెకు మరింతగా ప్రాధాన్యత ఇచ్చారు. అలాంటి అధికారిణికి ఏపీ ప్రభుత్వం ఏ పోస్టింగ్ ఇస్తుంది ఎలా ఆమె సేవలను వినియోగించుకుంటుంది అన్నది అంతా ఆసక్తిగా చూస్తున్నారు. అయితే ఏపీ ప్రభుత్వం ఈ విషయంలో అన్నీ ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది అని అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఐఏఎస్ అధికారులను సమర్థులైన వారి సేవలను వినియోగించుకునే విషయంలో ఎంతో ఆలోచిస్తారు. వారి వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనుకుంటే కీ పోస్టులలో కూడా నియామకం చేస్తారు. అలా చూస్తే కనుక ఆమ్ర్పాలిని విజయవాడ నగరాభివృద్ధి సంస్థ కమిషనర్ గా నియమిస్తారు అన్న ప్రచారం ఉంది. అలా కాకపోతే ఆమెను విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ గా కూడా నియమిస్తారు అని అంటున్నారు. అయితే మరో మాట ఏంటి అంటే ఆమె సేవలను తెలంగాణా ప్రభుత్వం కోరుకుంటే వారి విన్నపం మేరకు తిరిగి అక్కడికి పంపించేందుకు కూడా ఏపీ ప్రభుత్వ పెద్దలు ఆలోచిస్తారు అని అంటున్నారు. ఎందుకంటే ఏపీ తెలంగాణా ముఖ్యమంత్రుల మధ్య సామరస్యం స్నేహ భావం ఉంది అని అంటున్నారు. ఈ విషయంలో అయితే ప్రస్తుతానికి పుకారుగా ఇది ఉంది. ఏది ఏమైనా విభజన ఏపీలో మంచి అధికారులను వాడుకుని గుడ్ గవర్నెన్స్ ఇవ్వాలన్న పట్టుదలలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారు అని అంటున్నారు. అందువల్ల ఆమ్రపాలి విషయంలో ఆయన ఆలోచనలు గురించి చర్చ సాగుతోంది. తొందరలోనే ఆమెకి మంచి పోస్టింగ్ ఇస్తారని అంటున్నారు. జరుగుతున్న ఈ జాప్యం అంతా దాని కోసమే అని అంటున్నారు. సో ఏ ఐఏఎస్ అధికారి విషయంలో జరగనిడిస్కషన్ ఒక్క ఆమ్రపాలి విషయంలో భారీ ఎత్తున సాగుతోంది. అంటే కచ్చితంగా ఆమె డైనమిక్ ఆఫీసర్ కాబట్టే అని అంతా ఒప్పుకుంటున్నారు. సో అదన్న మాట మ్యాటర్.

# అవినీతి పరులపై చర్యలు తప్పవు

## మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్-నవభూమి:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. కాళేశ్వరం మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. అంత వ్యయం పెట్టి కట్టాల్సిన అవసరం ఏం వచ్చిందని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు.

విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ.8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతాల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు.

"సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాం. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయి. అనుమతులు ఉన్నవాటిని వదిలేయాలి. మూసీలో మాత్రం స్వచ్ఛందంగానే కొందరు ముందుకు వచ్చారు. వారికి ఉపాధి కల్పన, మిగతా అంశాలపై ప్రభుత్వం కట్టుబడి ఉంది. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదు. 9 నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటి. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చుమనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. ఫిరాయింపులపై కోర్టుదే తుది నిర్ణయం. చేరికల విషయంలో జీవన్ రెడ్డికి వివరించిన తర్వాతే చేర్చుకున్నాం. జీవన్ రెడ్డికి మేము, పార్టీ అండగా ఉంటుంది. పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని అనుకున్నప్పుడు స్థానికంగా కొన్ని ఇబ్బందులు తప్పవు, వాటిని సర్దుబాటు చేసుకోని ముందుకు వెళ్తాం. బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టలు వర్తిస్తాయి. పార్టీ మెన్ అనే నాకు అందరూ మద్దతుగా నిలుస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి అనుసంధానకర్తగా గాంధీ భవన్ ఉంటుంది. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు. 6 గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలుచేస్తాం. డబ్బుల వెసులుబాటు లేకపోవడంతోనే కొంత ఆలస్యం జరుగుతుంది. పట్టురానిదే పథకాలు అమలు చేస్తున్నమా. మంత్రులకు స్వేచ్ఛ ఉంది" అని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. "చేరికలు ఆగలేదు. రాష్ట్ర ఆదాయం తగ్గలేదు. గతంలో ఉన్నట్లే ఇప్పుడు ఉంది. కొత్త పాత కలయికతో పార్టీలో కొత్త ఇబ్బందులు వచ్చాయి, వాటిని సర్దుబాటు చేస్తున్నాం. పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఇన్ అండ్ ఔట్ ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. జీవన్ రెడ్డి అనుచరుడి హత్యపై విచారణ చేయాలని సీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ అధిష్ఠానం, సీఎం చేతుల్లో ఉంది. టెక్నికల్ ఇష్యూస్ ఉన్నాయి, అందుకే చేరినట్లు అధికారికంగా ప్రకటించడం లేదు. పొంగులేటి పొలిటికల్ బాంబ్‌లపై నేను ఎదురుచూస్తున్నా. కొండాసురేఖ వ్యక్తుల పేర్లు తీసుకోని మాట్లాడి ఉండకూడదు, సబబు కాదు. ఎప్పటిదో పాత ఆడియా క్లిప్ లీక్ చేశారు. ఆమెను ట్రోల్ చేసిన బాధలో, ఆక్రోశంలో ఆమె అలా మాట్లాడారు" అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# షర్మిల పీసీసీ పదవి అవుట్ ?

**అమరావతి-నవభూమి:** వైఎస్సార్ కుమార్తె అన్న కారణంతోనే కాంగ్రెస్ పార్టీ ఆమెకు పార్టీ అత్యున్నత పదవిని కట్టబెట్టింది. ఆమె వల్ల ఏపీలో కాంగ్రెస్ బలం పుంజుకుంటుందని పార్టీకి నాలుగు ఓట్లు వస్తాయని కూడా ఆలోచించింది.

కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తే కనుక ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల మేలు కంటే కీడే పార్టీకి ఎక్కువ చేస్తున్నారా అన్న చర్చ కూడా వస్తోంది.

ఆమె ఎంతసేపూ తన సొంత అజెండాను తెచ్చి పార్టీ మీద పెడుతున్నారు అన్న విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే ఆమెకు అన్న జగన్ తో ఉన్నవి పూర్తిగా వ్యక్తిగత వైరాలే. ఆమెకు వారితో ఆస్తుల వివాదాలు ఉన్నా లేక మరోటి ఉన్నా అవన్నీ పూర్తిగా ఆమె సొంత విషయాలు కిందకే లెక్క.

వాటికి న్యాయస్థానాలు సరైన పరిష్కారం. అక్కడ ఆమె వాటి విషయం తేల్చుకుంటూ ఏపీలో ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం మీద నిర్మాణాత్మక విమర్శలు చేస్తూ పార్టీని ముందుకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. అపుడు కాంగ్రెస్ పార్టీ ఎదుగుతుంది. ఆమెకు కూడా తగిన గౌరవం ఉంటుంది.

కానీ షర్మిల చేస్తున్నది ఏమిటి. ఆమె ఆస్తి వివాదాలతోనే నిండా మునుగుతున్నారు. వాటి మీదనే ఆమె స్టేట్మెంట్స్ ఇస్తున్నారు దాని కోసమే ఆమె పీసీసీ చీఫ్ ట్యాగ్ ని వాడుకుంటున్నారా అన్న చర్చ కూడా వస్తోంది. లేకపోతే పొలిటికల్ గా ఆమెకు ఇంత విస్తృత ప్రచారాన్ని మీడియా కూడా ఇవ్వదని అంటున్నారు.

ఆస్తుల విషయంలో గత రెండు మూడు రోజుల్గా ఏపీ రాజకీయాల్లో జరిగిన రచ్చ ఏంటో అందరికీ తెలిసిందే. జగన్ నేషనల్ లా ట్రిబ్యునల్ కి వెళ్ళడంతో వ్యవహారం అంతా బయటకు వచ్చింది. అయితే ఈ విషయంలో షర్మిల బాధితురాలు అని మొదట్లో అనిపించినా చివరికి చూస్తే ఈ కేసులో ఎవరి వాదనలు వారికి ఉన్నాయి. అవి బలంగా ఉన్నాయి. అందుకే ఈ విషయంలో షర్మిలకు మద్దతు అయితే పెద్దగా రాలేదు అని అంటున్నారు. అంతే కాదు ఆమె వాదనలు కూడా లాజిక్ కి దగ్గరగా లేవని అంటున్నారు

ఇక ఇదే ఎపిసోడ్ లో చూసుకుంటే కనుక ఆమె జగన్ కి రాసిన లేఖలు అన్నీ టీడీపీ ట్విట్టర్ హ్యాండిల్ నుంచి బయటకు రావడం కూడా రాజకీయంగా కలకలం రేపేదిగా ఉంది అని అంటున్నారు. ఎందుకంటే జాతీయ స్థాయిలో కానీ ఏపిలో కానీ టీడీపీ బీజేపీతో ఉంది. అంటే ఎన్డీయేలో కీలకమైన పార్టనర్ గా ఉంది. జాతీయ స్థాయిలో ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. ఎలా చూసుకున్నా బీజేపీతో ఉన్న టీడీపీ కాంగ్రెస్ కి కడు దూరమే.

కానీ ఏపీలో ఏమి జరిగినా జగన్ మీద ధ్వజమెత్తడానికి సిద్ధంగా ఉన్న టీడీపీ షర్మిలకు ఆ విధంగా మద్దతు ఇస్తోంది. మరి అది పరాకాష్టకు చేరినట్లుగా షర్మిల లేఖలు టీడీపీ ట్విట్టర్ లో కనిపించడం అంటే ఆలోచించాల్సిందే అంటున్నారు. దాంతో కాంగ్రెస్ కూడా ఆలోచనలో పడక తప్పదని అంటున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు ఏపీలో కాంగ్రెస్ బలోపేతం కాకపోగా కొత్త తలనొప్పులు తెస్తున్నట్లుగా ఉన్న షర్మిల వైఖరితో విసిగిన ఏఐసీసీ పెద్దలు ఆమెను తొందరలోనే పీసీసీ చీఫ్ పదవి నుంచి తప్పిస్తారు అని అంటున్నారు.

టీడీపీతో కుమ్మక్కు అయి తన వ్యక్తిగత లెటర్స్ వారికి ఇచ్చి పూర్తిగా టీడీపీతో ఆమె ఉంటున్నారు అని డిసైడ్ అయి ఈ విధంగా ఒక కఠినమైన నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. దీంతో షర్మిలను తొందరలోనే తప్పిస్తారు అని ప్రచారం అయితే జోరుగా సాగుతోంది. ఇక షర్మిల తీరు చూసినా కాంగ్రెస్ ఏపీలో ఏ మాత్రం బాగుపడేది లేదని కూడా ఆ పార్టీ నేతలు ఒక అంచనాకు వచ్చారని

## సరస్వతి పవర్ భూముల్లో అధికారుల సర్వే

**(1వపేజీ తరువాయి)** అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఆ సంస్థకు చెందిన భూముల్లో జలవనరులు, ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు అటవీ భూముల అంశాన్ని సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. వాగులు, వంకలు, కొండలు ఆ భూముల్లో ఉన్నందున పర్యావరణ అనుమతులు ఎలా పొందారో తెలియజేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులనూ ఉపముఖ్యమంత్రి కోరారు.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇక గాడిలో..

**(1వపేజీ తరువాయి)** వల్ల ద్రవ్యలోటుపై నియంత్రణ కోల్పోయాయని.. దానిని సహేతుకమైన సంఖ్యకు తీసుకురావడానికి సరైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. భారత్ ప్రపంచదేశాల నుంచి పెద్దమొత్తంలో దిగుమతులు చేసుకోవడం వల్ల దేశ ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దేశంలో సంప్రదాయ ఉత్పత్తులు పెద్ద మొత్తంలో ఉత్పత్తి కాకపోవడం వల్ల ఎగుమతుల్లో పెరుగుదల కనిపించట్లేదని తెలిపారు. భారత్ అంతర్గత సవాళ్ల కంటే బాహ్య సవాళ్లను అధికంగా ఎదుర్కొంటోందని.. అయినా సాధ్యమైనంత వేగంగా వృద్ధి చెందడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులు భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకువస్తే వాణిజ్య నిబంధనలను మరింత సరళీకరించడానికి ప్రయత్నిస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో ఆర్థిక సంస్కరణలు జరుగుతున్నాయని, పరిస్థితులకు అనుగుణంగా ఇవి కొనసాగుతూనే ఉంటాయని వెల్లడించారు. పెట్టుబడిదారులకు మరింత ఆకర్షణీయంగా ఉండడానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని నిర్మలా సీతారామన్ తెలిపారు.

## కలకలం రేపుతున్న శిశు విక్రయాలు

**(1వపేజీ తరువాయి)** దుకాణం నిర్వాహకురాలు కావడం గమనార్హం. శిశువుల విక్రయంలో వీరి పాత్రపై పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. అలాగే, వినుకొండకు చెందిన ఓ మహిళ నుంచి కూడా కొన్నిరోజుల క్రితం కొనుగోలు చేసిన మగశిశువును ఆసుపత్రి నర్సు ఒకరు పెంచుకుంటున్నట్లు సమాచారం. దీనిపై ఎలాంటి కేసు నమోదు చేయలేదని, ప్రాథమిక సమాచారం ఆధారంగా విచారణ చేస్తున్నామని సీఐ సుభాషిణి వెల్లడించారు.

## నాణ్యతలేని మందుల చెలామణి

**(1వపేజీ తరువాయి)** టాబ్లెట్స్‌తో పాటు ఇతర మందులు ఉన్నాయని వెల్లడించింది. హిందుస్థాన్ యాంటీబయాటిక్స్ తయారు చేసే మెట్రోనిడాజోల్ టాబ్లెట్స్, రెయిన్‌బో లైఫ్ సైన్సెస్ ఉత్పత్తి చేసే డోంపెరిడోన్ మాత్రలు, పుష్కర్ ఫార్మా తయారు చేసే ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు కూడా నాణ్యంగా లేవని సీడీఎస్‌సీవో తెలిపింది. స్విస్ బయోటెక్ పేరెంటరల్స్‌కు చెందిన మెట్‌ఫార్మిన్, ఆల్కెమ్ ల్యాబ్స్‌కు చెందిన పాన్ 40, కర్ణాటక యాంటీబయాటిక్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఉత్పత్తి చేసే పారాసిటమాల్ మాత్రలతో పాటు డైక్లోఫినాక్ సోడియం టాబ్లెట్లలో కూడా నాణ్యత సమస్యలు ఉన్నాయని ప్రత్యేకంగా ప్రస్తావించింది. నకిలీ కంపెనీలు తయారు చేసిన నాలుగు ఔషధాలు కలుషితమైనవని గుర్తించామని సీడీఎస్‌సీవో పేర్కొంది. ప్రామాణికంగా లేని మందులను బ్యాచ్‌ల వారీగా రీకాల్ చేశామని, జనాల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించేందుకు ఈ మేరకు చర్యలు తీసుకున్నామని వివరించింది. పరీక్షించిన అన్ని ఔషధాలలో కేవలం 1 శాతం మాత్రమే నాణ్యతా ప్రమాణాలను అందుకోవడంలో ఫెయిల్ అయ్యాయని సీడీఎస్‌సీవో చీఫ్ రాజీవ్ సింగ్ రఘువంశీ తెలిపారు. కఠినమైన పర్యవేక్షణ చేస్తున్నామని, నాణ్యత లేని ఔషధ ఉత్పత్తులను సమర్థవంతంగా నియంత్రిస్తున్నామని ఆయన చెప్పారు.

## వలసదారులు వెనక్కి

**(1వపేజీ తరువాయి)** స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నాం' అని డీహెచ్‌ఎస్ అధికారి తెలిపారు.

గత జూన్ లో అమెరికా ప్రకటించిన వివరాల ప్రకారం .. అమెరికాకు అక్రమ వలసలు పెరిగాయి. సుమారు 29 లక్షల మంది వరకు ఉన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1 లక్షా60 వేల మంది అక్రమ వలసదారులను వెనక్కిపంపారు. 495కు పైగా ప్రత్యేక విమానాల్లో 145 దేశాలకు చెందిన వలసదారులను వెనక్కి పంపింది. వీరిలో భారత్‌తో పాటు కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్థాన్, చైనా దేశాల పౌరులు ఉన్నారు. చట్టబద్ధమైన వలసల మార్గాలను ప్రోత్సహించేందుకే ఈ చర్యలు చేపట్టినట్టు అమెరికా తెలిపింది. ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం 2023 అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకు సుమారు 29 లక్షల మంది అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. వీరిలో ఎక్కువ మంది కెనడా, మెక్సికో సరిహద్దుల నుంచి చొరబాటుకు ప్రయత్నించారు. ఇలా దొరికి పోయిన వారిలో 90,415 మంది భారతీయులు కాగా సగానికి పైగా గుజరాతీయులు ఉన్నారు. ఈ ఏడాది కాలంలో సగటున గంటకు పది మంది చొప్పున భారతీయుల్ని అరెస్ట్ చేసినట్టు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. ఇండియన్స్ ఎక్కువ మంది కెనడా సరిహద్దుల్లో అరెస్ట్ అయ్యారు. కెనడా సరిహద్దులో 43,764 మంది బోర్డర్ ఫోర్స్ కి దొరికిపోయారు. మెక్సికో సరిహద్దుల్లో చిక్కిపోయిన వారి సంఖ్య తక్కువ. ఈ మధ్యకాలంలో భారతీయులు దుబాయ్ లేదా టర్కి వెళ్లి అక్కడి నుంచి ఎడారి మార్గం గుండా మెక్సికో చేరి అక్కడ నుంచి సరిహద్దులు దాటి అమెరికా భూ భాగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నం చేసినట్టు ఇమిగ్రేషన్ అధికారులు చెప్పారు. "భారతదేశం నుంచి అమెరికాకు చట్టబద్ధంగా వలసలు వచ్చేలా మరిన్ని మార్గాలను అన్వేషిస్తున్నాం. చార్టర్డ్ ఫ్లైట్ ద్వారా భారతీయ పౌరులను ఇండియా పంపుతున్నాం. ఇండియా ప్రభుత్వం ఇందుకు సహకరించింది. ఇలా వెనక్కిపంపడం ఇదే తొలిసారి కాదు" అని అమెరికా డీహెచ్‌ఎస్ ప్రకటించింది. అమెరికాలో నివసించడానికి వీలైన ధృవీకరణ పత్రాలు చూపించని ఇండియన్స్ ను యునైటెడ్ స్టేట్స్ బహిష్కరించింది. అక్టోబరు 22న భారతీయ పౌరులను తిరిగి భారత్‌కు పంపేందుకు చార్టర్డ్ విమానాన్ని ఉపయోగించింది. అక్రమ వలసలను నిరోధించే ప్రక్రియలో ఇరు దేశాలు పరస్పరం సహకరించుకుంటున్నాయి అని తెలిపింది.

## ఝార్కండ్ ఎన్నికల బ్రాండ్ అంబాసిడర్‌గాఎంఎస్ ధోనీ

**(1వపేజీ తరువాయి)** భావిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు.

స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లలో అవగాహన పెంచేందుకు ధోనీ కృషి చేయనున్నారు. మొత్తం 81 స్థానాలకు నవంబరు 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23న ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ సైతం పూర్తయింది.



## సరైకెల్లాలో బీజేపీ అభ్యర్థిగా జార్కండ్ మాజీ సీఎం చంపాయ్ సోరెన్




**జార్కండ్-నవభూమి:** మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ సరైకెల్లా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఉదయం పార్టీ స్థానిక నేతలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన చంపాయ్ సోరెన్.. రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని అన్నారు. జార్కండ్‌లోకి బంగ్లాదేశీ చొరబాటుదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని, ఈ నేపథ్యంలో కేవలం బీజేపీ మాత్రమే స్థానికులకు, రాష్ట్రంలోని గిరిజనులకు న్యాయం చేయగలదని సోరెన్ అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 81 సీట్లలో విజయం సాధించబోతున్నదని ఆయన జోస్యం చెప్పారు. కేవలం జార?ండ్‌లోనేగాక, దేశమంతటా బీజేపీ హవా నడుస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభంజనాన్ని అడ్డుకోవడం ఎవరి తరంకాదని ఆయన వ్యాఖ్యానించారు.

## గిరిజన జీవితాల్లోకి తెరిచిన తలుపులు

శ్రీకాకుళం అనగానే శ్రీకాకుళంతో ప్రత్యక్ష పరిచయం లేనివాళ్ళకు గుర్తొచ్చేది గిరిజనోద్యమ పోరాటం. ఆ ఉద్యమ స్ఫూర్తితో, గిరిజన జాతుల జీవన సంస్కృతిని అవలోకనం చేసుకొని ఉత్తరాంధ్ర తొలి గిరిజన కథ రాసిన రచయిత భూషణం మాస్టారు. వారికి కొనసాగింపుగా అంతే బలంగా గిరిజన కథ రాసుకొచ్చిన కథకులు సువర్ణముఖి. వీరి నుండి శక్తివంతమైన గిరిజన కథ వెలువడడానికి ప్రధాన కారణం సువర్ణముఖి ఉద్యమకారునిగా గిరిజనులతో మమేకమై జీవించడం. తన సృజనాత్మకతలో ఉద్యమాన్ని లీనం చేసుకొన్న రచయిత. గిరిజన జీవితాలను, ఆరాటాలను, పోరాటాలను, సంస్కృతులను, సాంప్రదాయాలను, ఆచారాలను, మూఢనమ్మకాలను, విశ్వాసాలను, నేస్తరికాన్ని దగ్గరగా చూసిన కథకులు సువర్ణముఖి. ఆయన కథలు రావిశాస్త్రిని సైతం తలపిస్తాయి. 1970 దశకం తరవాత గిరిజన కథ జవసత్వాలను పుంజుకుంది శ్రీకాకుళ ఉద్యమ దన్నుతోనే. పోరాటాన్ని, నిర్భందాన్ని, పునర్నిర్మాణాన్ని దశలవారిగా ఉత్తరాంధ్ర కథకులు అక్షరీకరిస్తూ వచ్చారు. సువర్ణముఖి తన కథల్లో నిర్భంధాన్ని, ఉద్యమ పునర్నిర్మాణాన్ని క్రోడీకరించుకుని కథలుగా రాసారు. 1989-95 మధ్య కాలంలో తొమ్మిది కథలను 'సువర్ణముఖి కథలు' పేరుతో ప్రచురించారు. రెండు దశాబ్దాల తర్వాత 2017లో 'గోరపిట్ట' పేరుతో మరొక కథల సంపుటి వెలువరించారు. శ్రీకాకుళ పోరాట మలిదశ కాలంలో వెలువడిన కథలుగా వీటిని గుర్తించవచ్చు. ఉత్తరాంధ్ర గిరిజన కథా సాహిత్యంలో స్వీయానుభవ కథకుల కంటే సహానుభవంతో రాసిన కథకులే ఎక్కువ మంది కనిపిస్తారు. దానికి ప్రధాన కారణం మైదాన ప్రాంత ప్రజలకు చేరువైనట్లుగా గిరిజన ప్రాంత ప్రజలకు విద్య అందలేదు. కొండలకు ఆనుకుని ఉన్న అడవుల్లో నివసించే గిరిజన తెగలలో క్రమపరిణామాల్ని చిత్రించాలంటే వారి జీవితాలతో రచయితలకి చాలా దగ్గర సంబంధం ఉండాలి. అలాంటి సంబంధాన్ని కలిగి, ఉత్తరాంధ్రలో ఉన్న సవర, జాతాబు, గదబ, కొండదొరల జీవితాల్లో వచ్చిన మార్పులను సాంస్కృతిక నేపథ్యం నుంచి చిత్రించినవిగా సువర్ణముఖి కథలు కనిపిస్తాయి. విజయనగరం జిల్లా అంతటా ప్రవహించే సువర్ణముఖి నది పేరును తన కలం పేరుగా రౌతు బంగారునాయుడు మార్చుకున్నారు. సువర్ణముఖి ఎంచుకున్న కథా వస్తువులు ఎచ్చుతక్కువలు లేకుండా కచ్చితత్వం కలిగి ఉంటాయి. తాను చూసిన గిరిజన తాత్విక జీవితాలను, గత పోరాట జ్ఞాపకాలను మదిన నిలుపుకొని తన కథలు నడిపారు. 1967 అక్టోబర్ 31న వందలాది గిరిజనులు- పిల్లాపాపా, స్త్రీలు, వృద్ధులు అందరి అడుగులు మొండెంఖల్లు గిరిజన సభా ప్రాంగణంవైపు. ఆ సభకు వచ్చిన కొండగొర్రె మంగన్న, ఆరిక మంగన్న అనే ఇద్దరు ఆదివాసిలు అమరులయ్యారు. వారిరువురితోపాటుగా శ్రీకాకుళ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల స్తూపం ప్రారంభోత్సవానికి జాతరగా బయలుదేరిన అశేష జనసంద్రాన్ని దృశ్యీకరించిన కథ 'యాతర'. ఈ కథలో వారు ప్రయోగించిన భాష మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. "తూం మీద అడ్డ, అడ్డ మీద తవ్వ, తవ్వ మీద సోల, సోల మీద గిద్ద, గిద్ద మీద సుత్తీ కొడవలి" అని స్తూపం గురించి వచనం చెప్పడంలోనూ ముక్తపదగ్రస్త అలంకారాన్ని ప్రయోగించారు. చివరకు ఆ స్తూపం "పుట్టిడు బియ్యం పట్టిన గూనలాగ మిగిలింది" అనడంలో కూడా ఉపమాలంకారం చూపించారు. స్థానిక భాషను ప్రయోగిస్తూ ఆ అమరవీరు త్యాగాన్ని గురించి ఈ కథలో తెలిపారు.

గిరిజనుల 'కొండగాలి'లోకి పల్లం వాళ్ళ 'కొత్తగాలి' ప్రవేశంతో వాళ్ళ బతుకులు చిన్నాభిన్నంగా మారిపోయాయి. పాలన పేరుతో, వ్యాపారం పేరుతో, చట్టం పేరుతో, కొండల్లోకి, అడవుల్లోకి, గూడెంలోకి ప్రవేశించి అడివిని, కొండని దోచుకున్నారు. ఆ దోపిడికి సాక్షమే 'సావుకర్సు' కథ. శ్రీకాకుళ పోరాటంలో అసువులు బాసిన అమర వీరుల త్యాగ ఫలితాలకు కొండకి విద్యుత్, రోడ్డు, కార్పోరేషన్, బడులు వచ్చాయి. "ఓరే సుబ్బా! మీ యమ్మని కుడిసేత్తోటి సంపీసి, ఎడమ సేత్తోటి పాలిచ్చి తాగమంటే తాగుతావురానువ్వా...? అలగే చేసినాఱ్రా. సంపీసి సావుకర్సు ఇచ్చినాఱ్రా!" అని రచయిత పలికించిన మాటల్లో గిరిజనుల వాస్తవ జీవితం దాగి ఉంది. సందర్భానుసారంగా ప్రయోగినచిన భాష, అలంకారాలు కథకు మరింత సౌందర్యాన్ని తెచ్చి పెట్టాయి. "కరెంట తంబామ్మీద ఎవలో చుట్ట కాలుతున్నట్టగ ఎఱ్రగ రంగమ్మిరపకాయనాగ ఎలుగెలిగి పోతుంది, కరెంటుబుడ్డీ" అని చెప్పడంలో స్వచ్ఛమైన ఉత్తరాంధ్ర భాష దాగి ఉంది. గిరిజనుల కష్టం ఏ రీతిగా పల్లం ప్రజల, అధికారుల చేతిలోకి వెళ్ళిపోతుందో రచయిత తనదైన శైలిలో చెప్పారు. "వెండి పోతలాగ పార్తంది ఏరు. కొండమీదున్న సవరోళ్ళ సెమటే గావల వూటల్లాగ అలగ కారికారి ఒక దగ్గర చేరిచేరి ఇలా నార్లంది. అది తిన్నగ 'వనజ' పండివోడి భూమిలోకి, దాన్నించి 'జియ్యమ్మవల్స' మండలాదికొరిగోరి భూమిలోకి ఎల్లిపోతాది. సవరోళ్ళ సెమట అక్కడ సరుకైపోద్ది" అని రాస్తారు సువర్ణముఖి. సువర్ణముఖి కథల్లో నాటకీయత ఉంటుంది. కథ విభిన్నంగా నడుస్తుంది. ఆదివాసిల ఘర్షణలను, ఘటనలను చిత్రీకరించిన తీరుకు సంబంధించి 'పండుగ', 'గోరపిట్ట', 'సుక్కి' కథలు కనిపిస్తాయి. ఈ కథలన్నీ విస్తృతమైన నిడివి కలిగి ఉంటాయి. ప్రభుత్వం ప్రజాదర్బార్ పథకంలో భాగంగా గిరిజన యువకుల్ని ఆకర్షించి పోలీసు ఉద్యోగాలిచ్చి ఇన్‌ఫార్మర్‌లుగా మార్చడం, ఫలితంగా ఉద్యమకారులంతా ఉద్యోగాల్లో చేరిపోవడం 'పండుగ' కథలో కనిపిస్తుంది. కొండ ప్రాంతంలో జీవిస్తున్న సవరలు నాగరిక సమాజం ఇష్టానికి అనుగుణంగా జీవించే ప్రయత్నంలో మోసపోతున్నారు.

# కోపం దహిస్తే! శాంతం నెమ్మదినిస్తుంది!!



వ్యక్తి తన అవసరాలు తీరనప్పుడు, అసలు ఇష్టం లేని పనులు చేయమన్నప్పుడు, ఆయా పరిస్థితుల ప్రభావంతో, నిరుత్సహంతో ఉన్నప్పుడు, సాధారణ ప్రాథమిక అవసరాలు తీరనప్పుడు, శరీరానికి రక్షణ లోపించినప్పుడు, తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నప్పుడు, చేసే పనులకు అంతరాయం, ఇబ్బందులు కలిగినప్పుడు, తదితర కారణాల వలన సాధారణంగా కోపం వస్తుంది. కోపంతో సహనం, నిగ్రహం కోల్పోవడంతో ఆలోచనాశక్తి క్రమంగా లోపిస్తుంది. ఫలితంగా తీవ్రమైన ఉద్వేగంతో అనర్ధాలకు గురికావాల్సివస్తుంది. ఇందుకు కోపమే ఆందోళనకు హేతువు! కోపము, క్రోధము, రౌద్రము, ఆగ్రహము, ఇవన్నీ ఒక కోవకు చెందిన ఉద్వేగాలే! కోపము పాపముగా, దుష్టలక్షణంగా చెప్పబడినది. ఒక రకంగా కోపము పైత్యమే! కోపమే పలు రకాల పాపాలకు, దుష్టక్రియలకు నాంది పలుకుతుంది. కోపం కలకలం రేపుతుంది, కలకలంతో కలవరం కలుగుతుంది, కలవరంతో తీవ్రమైన కలహాలు ఏర్పడుతూ కలలన్ని కల్లలుగా మారుతుంటాయి. దాంతో తదుపరి కర్మలను అనుభవించాల్సివస్తుంది. ఇదే కర్మ సిద్ధాంతం.! అందుకే కోపం మానుము అని ఏనాడో స్పష్టం చేయబడినది. కోపం గురించి పూర్వీకులు చాలా స్పష్టంగా వివరించారు. మహానుభావులైన వేమన, బద్దెన గారి పద్యాలను గమనిస్తే,!

*కోపముననను ఘనత కొంచమైపోవును*
*గోపముననను మిగుల గోడు గలుగు*
*గోపమడచెనేని గోరిక లీడేరు*
*విశ్వదాభిరమ వినురవేమ*

*తన కోపమే తన శత్రువు*
*తన శాంతమే తనకు రక్ష, దయ చుట్టంబౌ*
*తన సంతోషమే స్వర్గము*
*తన దుఃఖమే నరకమండ్రు*





**తథ్యము సుమతీ!**

అవును కోపము వలన భయము, దుఃఖములు కలుగుతాయి. కోపం పలు అనర్ధాలకు ప్రధాన కారణం. తరచూ వచ్చే కోపం అలవాటుగా మారిపోతుంది. కోపము ధారణశక్తిపై, సృజనాత్మకశక్తిపై, ఆరోగ్యంపై, ఆర్ధిక స్థితిగతులపై ప్రభావం అమితంగా చూపుతూ దెబ్బతీస్తుంది. ఆవేశంతో హేతుబద్ధ చర్యలకు బదులుగా ఆవేశపూరిత చర్యలకు పాల్పడటం వలన దుఃఖ రోజులు గడపాల్సి వస్తుంది. అలాగే విపరీత కోపంతో రక్తపోటు పెరుగుతుంది. దీంతో తీవ్ర అనారోగ్యానికి గురికావాల్సి వస్తుంది. తన కోపం తననే కాకుండా ఇతరులకూ కీడుగా మారుతుంది. అందుకే కోపం వలన ఇబ్బందులే! గమనించాలి మరి! అయితే ఆశ్చర్యకరంగా కోపం తో కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవి...

-తమతప్పులు తాము తెలుసుకొని సరైన మార్గంలో పయనించడం కోసం, -సర్దుబాటు తత్వానికి, -ప్రాణాపాయ స్థితిలో, లేదా ఆత్మగౌరవం దెబ్బతినే వేళ నైతిక విలువలు పాటించనప్పుడు, -ప్రతీ దానికి కోపపడకుండా సందర్భానుసారం కోపం కొంత ప్రయోజనకారిగా ఉంటుంది. -కొన్నిసార్లు ధైర్య సాహసాలు ప్రదర్శించడానికి కోపం అవసరమవుతుంది. అలగని వాడు అలిగినా, కోపించని వాడు కోపించినా తదుపరి పర్యవసనం మారిపోతుంది. కొన్ని సార్లు కొందరి వైఖరుల్లో మార్పునకు అవసరమవుతుంది. చిరుకోపం సరే కానీ, అత్యంత కోపం ప్రమాదకారి అని గ్రహించాలి. అందుకే కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి సర్వదా అందరికి ఇది శ్రేయస్కరం. అందుకై ఈ క్రింది విషయాలను ఒకసారి పరిశీలించండి.

ఎకోపం కలగడానికి గల కారణాలను గుర్తించి వాటిని తగ్గించడం, త్యజించడం.

- ప్రతీ విషయాన్ని హేతుబద్ధంగా ఆలోచించడం
- విచక్షణను కలిగి ప్రవర్తించడం
- స్వేచ్ఛ ప్రాముఖ్యతను గుర్తించడం
- బాధ్యతలను గుర్తించి విధులు నిర్వర్తించడం.
- అనవసరమైన విషయాలకు, శ్రమకు, ఆలోచనలకు, దూరంగా ఉండడం.
- అసూయ, ద్వేషం, ఈర్ష్య లను విడనాడటం.
- కోపం వచ్చే సందర్భాలలో కార్యకలాపాలను మార్చుకోవడం.
- వేరే వ్యాపకాలపై దృష్టి సారించడం
- ప్రేమ, వాత్సల్యము, కరుణ, దయ, తధానుభూతి లాంటి తత్వాలనుపెంపోందించుకోవడం మొదలైనవి.

క్లుప్తంగా చెప్పాలంటే, కోపమే పలు సమస్యలకు హేతువు గా ఉంటుంది. కావున గతాన్ని మరలా తవ్వకుండా, క్షమించే తత్వంతో ప్రేమతో, తృప్తి కలిగి జీవించడం ఉత్తమోత్తమం. తన కోపమే తన శత్రువు, తన శాంతమే తనకు రక్ష అనే అక్షర సత్యాన్ని గ్రహిస్తూ, విజ్ఞతను ప్రదర్శిస్తూ జీవించాలి. ఇక సంతోష సమాధానములే! ఈ వ్యాసం చదివిన అనంతరం మీలో ఎవరైనా కోపమును తగ్గించుకుంటే లేదా వీడితే! నేను ధన్యుడను.

**డాక్టర్ ఎం. ప్రభుదయాల్**
**మాజీ సెనెట్ మెంబెర్ - కాకతీయ యూనివర్సిటీ**
**జీవిత సభ్యుడు - ఐఏటిఈ**
**మండల విద్యాశాఖ అధికారి - కొత్తగూడెం**

# వర్శిటీల పురోగతిపై దృష్టి సారించాలి



రాష్ట్ర విశ్వవిద్యాలయాల పురోగతిపై నూతన కులపతి జిష్ణు దేవ్ వర్మ దృష్టి సారించాలి.

విశ్వ విద్యాలయాలు విద్యకు నిలయాలుగా, సరస్వతి మాతా కొలువై ఉండే ఆలయాలుగా మనం భావించే వారము. అయితే నేడు విశ్వ విద్యాలయాలు వివిధ రకాల భావజాలాలకు, రక రకాల సంఘర్షణలకు, కుటిల రాజకీయాలకు కేంద్ర బిందువులుగా మారాయి. అయితే ప్రస్తుతం విశ్వ విద్యాలయాలు కాళి తరగతి గదులు, సమస్యలతో సత మౌతున్న వసతిగృహాలు, పరికరాలు లేని పరిశోధనా కేంద్రాలు, పరిశోధక విద్యార్థులు లేని పరిశోధనా శాలలతో దర్శనమిస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలు వాటి పురోగతికి ఆమడ దూరంలో నిలిచిపోయాయి. విద్యార్థుల జీవితాలు సాధికారత దశకు చేరుకోలేకపోతున్నాయి. నూతన ఆవిష్కరణలకు సంబంధించిన ఆజ్యం పోసేటటువంటి ఆలోచనలే కల్పించలేక పోతున్నాయి. నానాటికీ ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్స్ లో సైతం మన విశ్వ విద్యాలయాలు వెనుక పోతున్నాయి. గతంలో రెండు అంకెల స్థానంతో సరిపెట్టుకున్న విశ్వ విద్యాలయాలు నానాటికీ నాన్యతా ప్రమాణాలు సరిగ్గా పాటించని కారణంగా ఇప్పుడు మూడు అంకెల స్థానానికి దిగజారిపోయాయి. అయితే విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్స్ పడిపోవడానికి వివిధ కారణాలను మనం విశ్లేషించుకోవచ్చు. దాదాపుగా విశ్వ విద్యాలయాల్లో 2010 నుండి వందలాది ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. దాదాపు ఒక దశాబ్దం నుండి విశ్వవిద్యాలయాల్లో ఒక్క పోస్టును కూడా రిక్రూట్మెంట్ చేయలేదు. తద్వారా పరిశోధనలు జరగలేదు. రీసెర్చ్ గ్రాంట్స్, రూస వంటి నిధులు, వివిధ రకాల పరిశోధనలకు సంబంధించిన ఏజెన్సీ ల నుండి సైతం నిధులను తెచ్చుకోలేకపోయాం. ఈ కారణంగా విశ్వవిద్యాలయాల్లో విద్య అభివృద్ధి లోపించింది. విద్యా వాతావరణంతో పాటు పరిశోధనలకు సంబంధించిన వాతావరణాన్ని సైతం విశ్వవిద్యాలయాల్లో కల్పించుకోలేకపోయాము.

సమైక్య పాలకుల పాలనలో మన రాష్ట్ర విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి నోచుకోకుండా, ముందుకు వెళ్ళని కారణంగా.. ధృఢ సంకల్పంతో ఉద్యమాలు చేసి, తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన కేంద్రాలుగా మన విశ్వవిద్యాలయాలు నిలిచిన సంగతి తెలిసిందే. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం అధికారం చేజిక్కించుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను గాలికి వదిలేసి వాటిపై సవతి తల్లి ప్రేమను చూపిస్తూ, అస్తిత్వాన్ని కోల్పోయేలా చేశారు. ప్రైవేటు విశ్వ విద్యాలయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను నిర్వీర్యం చేశారు. ప్రభుత్వ విశ్వ విద్యాలయాల అభివృద్ధికి వారు చేసిన చర్యలు అయితే శూన్యంగా భావించవచ్చు. తెరాస హయాంలో ఏ ఒక్క విశ్వవిద్యాలయంలో అటెండర్ పోస్టు కానీ, ఒక్క ప్రొఫెసర్ పోస్టును కూడా నియమించింది లేదు, తెలంగాణ రాష్ట్ర సమితి హాయంలో మొదటిసారిగా నియమించబడ్డ ఉపకులపతులు సైతం తూతూ మంత్రంగానే ఏదో నడిపించాం అన్న చందంగా విశ్వవిద్యాలయాలను నడిపించి వదిలేసారు. అయితే రెండో దఫాలో అధికారంలోకి వచ్చిన తర్వాత నియమించబడిన ఉపకులపతుల పనితీరు వాస్తవానికి ప్రశంసించదగినదే అని చెప్పుకోవచ్చు. ఆయా ఉపకులపతుల పని సైతం భవనాల రూపంలోనో, నూతన కోర్సుల రూపంలోనో, పరిశోధనల కు సంబంధించిన ప్రాజెక్టుల రూపంలోనో, విశ్వవిద్యాలయాలకు నిధులను తెచ్చే రూపంలోనో, ఏదో రకంగా విశ్వవిద్యాలయాలను అభివృద్ధి పథం వైపుకు నడిపించినట్లుగా ప్రతిబింబిస్తుంది. అయితే అంతలోనే ఆయా ఉపకులపతులకు నిర్దేశించిన సమయం ముగిసిపోయేసరికి, మళ్ళీ ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్చార్జి ఉపకులపతులు గా అన్ని విశ్వవిద్యాలయాలకు ఐఏఎస్ అధికారులను మే 21 2024 నాడు నియమించింది. దాదాపుగా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఈ ఐదు నెలల సమయాన్ని ఒక బ్లాక్ పీరియడ్ గానే భావించాలనుకోవడం అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది. ఐఏఎస్ ఆఫీసర్లు పాలనా వ్యవహారాలు చక్కబెడతారనే నమ్మకం తో ప్రభుత్వం వీరిని ఇన్చార్జి ఉపకులపతులుగా నియమించింది. వీరి చర్యల కారణంగా కొన్ని విశ్వవిద్యాలయాలు మరొక 10 సంవత్సరాల పాటు వెనక్కు జరిగాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. విశ్వ విద్యాలయానికి ఐఏఎస్ అధికారులను ఉపకులపతులు గా ఎందుకు నియమించారు అనేందుకు.. వీరి 5 నెలల పాలనను సునిషితంగా పరిశీలించినవారికి అర్థమైంది. అనేక విమర్శల పాలయింది. ఒక ఉపకులపతి విశ్వవిద్యాలయంలో డివైడర్స్ మీద కూర్చోవద్దని సర్కులర్ జారీ చేయగా..మరొక ఉపకులపతి ధర్నాలు, ర్యాలీలు నిషేధం అంటూ సర్క్యులర్ లు జారీ తప్పా.. ఒక్క విశ్వవిద్యాలయంలో కూడా పరిశోధనలను సరి చేసింది లేదు, పరిశోధనా వాతావరణం నిర్మాణం చేసింది లేదు. పాఠాలు జరుగుతున్న తీరును, తరగతులు బోధిస్తున్న తీరును పరిశీలించలేదు. పాలనా వ్యవస్థను పటిష్టం చేసి విశ్వవిద్యాలయాల పురోగతి కోసం ప్రణాళికలు రచించింది అసలే లేదు. ఎంతసేపు పత్రికల్లో, వార్తా చానల్లో తమ మీద వచ్చిన వ్యతిరేక కథనాలకు వివరణలు రాయించి పంపిస్తూ..తమ మాట వినని అధ్యాపకులకు, విద్యార్థులకు మెమో లను జారీ చేస్తూ సమయాన్ని వృధా చేశారనటం ముమ్మాటికి నిజం. కొంత మంది అయితే విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఆదాయ వనరులను తెలుసుకొని, వాటిని సొంత పనులకు వినియోగించుకునే ప్రయత్నం చేశారు. ఉపకులపతులకు ఉండే అధికారాలను అనుభవించే ప్రయత్నం చేశారు. అంతేకాకుండా వివిధ భావజాలాలతో భిన్నత్వం లో ఏకత్వం గా ఉండే విశ్వ విద్యాలయాలను కలుషితం చేసే ప్రయత్నం చేశారు. వారికి నచ్చిన భావజాలంతో విద్యార్థులను, అధ్యాపకులను దగ్గరకు తీసుకుని మిగతా వర్గాల వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపణలను మూటకట్టుకున్నారు. ఇప్పటికీ విశ్వవిద్యాలయంలో ఒక రకమైన గందరగోళ పరిస్థితులను నిర్మాణం చేయడంలో ఒకరిద్దరు ఐఏఎస్ అధికారులు ఇన్చార్జి ఉపకులపతులు గా తాము అనుకున్న విజయం సాధించారని చెప్పకనే చెప్పొచ్చు. అయితే ఈ విషయాలన్నింటినీ విద్యార్థి సమాజం ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంది.

నూతనంగా రాష్ట్రానికి పూర్తి సమయం గవర్నర్ గా మరియు విశ్వ విద్యాలయాలకు కులపతి గా విచ్చేసిన జిష్ణు దేవ్ వర్మ.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాష్ట్ర విశ్వ విద్యాలయాల రూపురేఖలు మార్చాలని, విశ్వ విద్యాలయాలు పురోగతి సాధించేలా ప్రయత్నాలు చేయాలని, ఉపకులపతులకు మార్గ నిర్దేశం చేయాలని పలువురు మేధావులు కోరుకుంటున్నారు. అయితే జిష్ణుదేవ్ వర్మ గవర్నర్ గా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులను నియమిస్తారనే చర్చ జరుగుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఎట్టకేలకు మూడు ప్రముఖ విశ్వ విద్యాలయాలు మినహా తక్కిన విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులను నియమించడం జరిగింది. కాగా నూతనంగా నియమంచబడిన విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో ప్రతి మూడు మాసాలకు ఒక సారి విశ్వవిద్యాలయాల పనితీరుపై సమావేశం నిర్వహిస్తామని ఆయన చేసిన ప్రకటన పై..తెలంగాణ విద్యార్థి సమాజం స్వాగతించింది.

అదేవిధంగా ఇప్పటికీ మూడు ప్రముఖ విశ్వవిద్యాలయాలకి ఇన్చార్జి ఉప కులపతిగా కొనసాగుతున్న అధికారుల్లో ఒకరు.. ప్రభుత్వంలోని అనేక డిపార్ట్మెంట్ లకు ఇన్ చార్జిగా ఉన్నందున, పని ఒత్తిడిలో భాగంగా సమయం ఇవ్వలేక పోతుండంతో విశ్వ విద్యాలయాల్లో పరిస్థితులు జటిలంగా మారుతున్నాయి. కావున ఇన్చార్జి ఉపకులపతులను వెంటనే తప్పించి, పూర్తిస్థాయి అధ్యాపకులను మిగతా మూడు విశ్వవిద్యాలయాలకు సైతం నియమించాలని రాష్ట్రంలోని విద్యార్థులంతా కులపతికి విన్నవించుకుంటున్నారు. వారు ప్రభుత్వం లో ఉన్న ఐఏఎస్ అధికారులు కావడంతో..విశ్వవిద్యాలయానికి సమయం కేటాయించలేకపోతున్నారు. ముఖ్య మంత్రి కి అతి సమీపంగా ఉండేవారు కావడం, చీఫ్ సెక్రటరీ రేసులో ఉండటంతో.. సాధారణ విశ్వ విద్యాలయ అధికారులు, విద్యార్థులు సైతం వారిని చేరుకోవటం కష్టమైన పనిగా మారింది. ఇదిలా ఉండగా కొంత మంది విద్యార్థులు సదరు ఐఏఎస్ అధికారుల పేరు చెప్పుకొని వారి మనుషులం మంటూ...పలువురు అధ్యాపకులు, విద్యార్థులు విశ్వవిద్యాలయాలలో అలజడి సృష్టిస్తున్నారు. విశ్వవిద్యాలయ పాలనా వ్యవహారాల్లో తల దూరుస్తూ, విశ్వవిద్యాలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు. సదరు వ్యక్తులు విద్యార్థులను, అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న అంశాలు పలువురిని విస్తు గొలుపుతున్నాయి. ఈ ఐదు నెలల కాలంలో జరిగిన సంఘటనలపై..అన్ని విశ్వ విద్యాలయాల నుండి తన ప్రత్యేక బృందం ద్వారా నివేదికలను తెప్పించుకొని విచారిస్తే నివ్వెర పోయే నిజాలు బయటకు అవకాశాలు ఉన్నాయి.

మూడు విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులను నియమించి, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను గాడిన పెట్టాలి. సంక్షోభంలో కూరుకుపోయిన విశ్వవిద్యాలయాలను పురోగతి సాధించాలంటే ఉన్న యంత్రాంగంతో కాకుండా, కులపతి యొక్క ప్రత్యేక బృందం తో పర్యవేక్షణ చెయ్యాల్సిన అవసరం ఉంది. మరియు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి విశ్వవిద్యాలయాల వారిగా విద్యార్థులతో ఆయా విశ్వ విద్యాలయాల్లోనే కులపతి విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించాలి. తెలంగాణ విశ్వవిద్యాలయాల పురోగతిలో విద్యార్థులను సైతం భాగస్వామ్యం చేయాలని తెలంగాణ విద్యార్థి లోకం కులపతికి విజ్ఞప్తి చేస్తున్నది.

యుద్ధ ప్రాతిపదికన కులపతి విశ్వవిద్యాలయాల వారిగా అధ్యాపక, అధ్యాపకేతర పోస్టుల ఖాళీల వివరాలను తెప్పించుకొని భర్తీ చేయాలి. ఇప్పటికే వేలాది పోస్టులు ఖాళీగా ఉన్న కారణంగా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థు లకు నాణ్య మైన చదువు అందని పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం అర్హత






ఉన్న ప్రతి విశ్వవిద్యా లయంలో విద్యా సంవత్సరానికి రెండు పర్యాయాలు పిహెచ్డి నోటిఫికేషన్లు, అడ్మిషన్లు నిర్వహించాలి. విశ్వవిద్యాల య నిధుల నుండి తగినంత ఫెలోషిప్ ను అందజేసి విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి పరిశోధన వాతావరణం నిర్మాణం చేసే ప్రణాళికలు రచించాలి. అదేవిధంగా పిహెచ్డి నోటిఫికేషన్ విడుదల చేసే అర్హత లేని విశ్వవిద్యాలయాలను అర్హతలను సాధించే దిశగా ఆధునికరించాలి. తగిన అర్హతలను పొందే విధంగా ప్రణాళికలు రచించాలి. సమాజంలోని రుగ్మతలకు, సంవత్సరాల తరబడి పేరుకుపోయిన సమస్యలకు తమ విజ్ఞానం, చదువు ద్వారా ఆయా సమస్యలకు పరిష్కారాలను కనుగొనేలా నూతన ఆవిష్కరణలకు ఊతం కల్పించాలి. విద్యా ప్రమాణాలు పెంచి అన్ని విశ్వవిద్యాలయాల ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుపడేలా కృషి చేయాలి. స్థానిక వనరుల కనుగుణంగా ప్రతి విశ్వవిద్యాలయంలో నూతన కోర్సుల రూపకల్పన చేస్తూనే, ఆయా కోర్సులకు సంబంధించిన నైపుణ్యాలను విద్యార్థులకు అందించాలి. ఆయా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను విధ్యార్థులు పొందేలా విశ్వవిద్యాలయాలను తీర్చిదిద్దాలి. అదేవిధంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు చాలా వరకు భవనాల కొరతతో ఉన్నందున నూతన భవనాలను నిర్మించాలి. విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థి.. వసతి గృహం లో ఉండే విధంగా సరిపడా వసతి గృహాలను నిర్మించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులకు మార్కెట్లో వస్తున్న కొత్త కోర్సులకు, కొత్త టెక్నాలజీలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, శిక్షణను ఎప్పటికప్పుడు అందించాలి. వారి కోర్సు కు సంబంధించిన ఏదో ఒక అంశం పై ప్రతి అధ్యాపకుడు పరిశోధనలను చేసే విధంగా, ప్రణాళికలపై కులపతి దృష్టి సారించాలి. తద్వారా విశ్వవిద్యాలయాలు తెలంగాణ రాష్ట్ర పురోగతికి దోహద పడేలా, రాష్ట్ర అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కేలా నిర్ణయాలు తీసుకోవాలి. మళ్ళీ భారతదేశం ఆనాటి నలంద, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలు అందించినటువంటి పునర్ వైభవం సంతరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర పౌర సమాజం, విద్యార్థి లోకం, మేధావి వర్గం కోరుకుంటుంది

**జవ్వాజి దిలీప్ సాహూ,**
పరిశోధక విద్యార్థి,
సామాజిక కార్యకర్త,
JNTUH ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యుడు.
**7801009838.**



# నవతార



## రోజుకో ప్రత్యేకత

దీపావళిని అయిదు రోజుల పాటు జరుపుకొనే ఆనవాయితీ... ప్రధానంగా ఉత్తర భారతదేశంలో ఉంది. వీటిలో ప్రతి రోజూకూ ఓ ప్రత్యేకత ఉంది. ఈ ఉత్సవాలు ఆశ్వయుజ బహుళ త్రయోదశితో ఆరంభం అవుతాయి. ఆ రోజును 'ధన త్రయోదశి' అంటారు. అమృతం కోసం దేవతలు, రాక్షసులు క్షీరసాగరాన్ని మథించారు. ఆ సాగర మథనంలో... ధనత్రయోదశి నాడు శ్రీమహాలక్ష్మీ దేవి ఉద్భవించింది. కాబట్టి ఈ రోజున లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. ఆయుర్దాయాన్ని కోరుతూ యముణ్ణీ, ఆరోగ్యాన్ని కోరుకుంటూ ధన్వంతరిని పూజిస్తారు. రెండో రోజైన ఆశ్వయుజ బహుళ చతుతుర్దశిని 'నరక చతుర్దశి' అంటారు. లోక కంటకుడైన నరకాసురుణ్ణి శ్రీకృష్ణుడు వధించిన రోజు ఇది. ఈ రోజున నరకాసురుడి బొమ్మలను దహనం చేసే ఆచారం కొన్ని ప్రాంతాల్లో ఉంది. నరక చతుర్దశి రోజున వెలిగించే దీపాలు పితృదేవతలకు స్వర్గలోక ప్రాప్తి కలిగిస్తాయని పలు గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఆ తదుపరి రోజు.. ఆశ్వయుజ అమావాస్యను 'దీపావళి'గా ఆసేతు హిమాచలం ప్రజలు జరుపుకొంటారు. ఈ రోజున లక్ష్మీపూజ ప్రధానం. లక్ష్మీదేవి దీపం రూపంలో ఉంటుందనీ, కాబట్టి దీపావళి నాడు దీపాలతో అలంకరించిన ఇళ్ళలో లక్ష్మీదేవి కొలువుతీరుతుందనీ భక్తుల విశ్వాసం. లక్ష్మీదేవిని పూజించిన తరువాత... పెద్దలూ పిన్నలు బాణాసంచా కాలుస్తారు. నాలుగో రోజైన కార్తిక శుద్ధ పాడ్యమిని 'బలి పాడ్యమి' అంటారు.బలి చక్రవర్తిని వామనా వతారం ధరించిన శ్రీ మహావిష్ణువు పాతాళంలోకి అణగదొక్కాడు. ప్రతి ఏడాది ఈ రోజున... తను పాలించిన భూలోకానికి వచ్చి, ప్రజల యోగక్షేమాలను పరిశీలించడానికి అనుమతించాలని బలి చక్రవర్తి కోరాడు. మహావిష్ణువు ఆ వరాన్ని అనుగ్రహించాడు. బలి భూలోకానికి తిరిగి వచ్చే రోజు కాబట్టి దీనికి 'బలి పాడ్యమి' అనే పేరు వచ్చింది.



# ఆనందరవళి దీపావళి



దసరా సరదాల ఆనంద హేలకు పరాకాష్ట. ఆ తరువార 20 రోజులకు వచ్చే దీపావళి... ఆనందరవళి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వేడుక. "ఉపదేశ గ్రంథాలలో భగవద్గీతకు ఎంత ఖ్యాతి ఉందో పండుగలలో దీపావళికి అంతటి ఖ్యాతి ఉంది.

***ఆనందరవళి దీపావళి***
***దీపం జ్యోతిః పరబ్రహ్మ***
***దీపం సర్వ తమోపహమ్***
***దీపేన సాధ్యతే సర్వం***
***సంధ్యా దీపం నమోస్తుతే***

దసరా సరదాల ఆనంద హేలకు పరాకాష్ట. ఆ తరువార 20 రోజులకు వచ్చే దీపావళి... ఆనందరవళి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వేడుక. "ఉపదేశ గ్రంథాలలో భగవద్గీతకు ఎంత ఖ్యాతి ఉందో పండుగలలో దీపావళికి అంతటి ఖ్యాతి ఉంది. భారతదేశంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క పండుగకు ఒక్కో ప్రాధాన్యత ఉంటుంది. కానీ దీపావళిని మాత్రం అన్ని ప్రాంతాలవారు సంతోషంగా జరుపుకొంటారు" అని శ్రీ కంచి పరమాచార్యులు పేర్కొన్నారు. భారతదేశంలోని పశ్చిమ, ఉత్తర ప్రాంతాల ప్రజలు ఈ పండుగను... భాద్రపద మాసంలోని చివరి మూడు రోజులు... 'ధనత్రయోదశి', 'నరక చతుర్దశి', 'దీపావళి'గాను, ఆశ్వయుజ మాసంలోని తొలి రెండు రోజులు... 'బలి పాడ్యమి', 'భాతృ విదియ'గాను జరుపుకొంటారు. వీటిలో ప్రతిదానికీ పౌరాణికమైన, సంప్రదాయికమైన కథలు ఉన్నాయి. నరక చతుర్దశికి తమిళనాడులో ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆశ్వయుజ అమావాస్య నాడు దీపావళిని 'కాళీ పూజ'గా నిర్వహిస్తారు. 'దీపానాం ఆవళి' అనేది దీపావళికి వ్యుత్పత్తి. అంటే 'దీపాల వరుస' అని అర్థం. దీనికే 'కౌముదీ ఉత్సవం', 'దీపాలికా ఉత్సవం', 'దివ్వెల పండుగ' అనే పేర్లు ఉన్నాయి. చీకట్లను తొలగించి, చైతన్య దీప్తులను విరజిమ్మే ఆనందోత్సవమైన దీపావళిని పరబ్రహ్మ స్వరూపంగా భావన చేశారు ఋషులు.

'దీపం జ్యోతిః పరబ్రహ్మ దీపం సర్వ తమోపహమ్
దీపేన సాధ్యతే సర్వం సంధ్యా దీపం నమోస్తుతే' అన్నారు.

'తమసోమా జ్యోతిర్గమయ' అన్నది వేదం. బాహ్యమైన చీకట్లనే కాకుండా... అంతర్గతంగా ఉన్న తమోగుణాన్ని (అవిద్యను, అజ్ఞానాన్ని) తొలగించి, జ్ఞానాన్ని ప్రసాదించి, వెలుగుబాటలో ప్రసరించేదిగా దీపావళిని ప్రస్తుతించారు పూర్వులు. ఈ పండుగకు ఆధ్యాత్మిక, పురాణ, ఇతిహాస, సామాజిక ప్రాధాన్యత ఉంది. ఆది శంకరులు షణ్మతాలను ఏకతాటిపైకి తెచ్చి, పంచాయత పూజా విధానాన్ని ఏర్పరిచారు. అందులో కాలాగ్ని స్వరూపుడైన స్కందుడికి చోటు కల్పించలేదు. అందుకు ప్రతీకగా జ్యోతి ప్రజ్వలనం అనే విధిని ప్రవేశపెట్టారు. అదే దీపారాధన. ఏ పూజ చేసినా జ్యోతి ప్రజ్వలనంతోనే ఆరంభమవుతుంది. పంచభూతాలలో ముఖ్యమైన అగ్నికి సంకేతం దీపారాధన. సూర్యుడిలో ఉండేది అగ్ని. అది లేకపోతే జగత్తు లేదు. సూర్యారాధనలో అగ్ని ఆరాధన అంతర్భాగం. అలాగే పంచభూత లింగాలలో అరుణాచలేశ్వరుడి (అగ్ని లింగం) ప్రాధాన్యం జగద్విదితం. దీపాన్ని అత్యున్నత గుణాలకు ప్రతీకగా కూడా పూర్వకవులు ఉదహరించిన సందర్భాలు అనేకం. శ్రీరాముణ్ణి 'రఘుకులాన్వయ రత్నదీపం'గా వర్ణించాడు వాల్మీకి. 'లోకైక దీపాంకురాం' అనేది 'శ్రీసూక్తం'లో మహాలక్ష్మీ వర్ణన.

తెలుగు ప్రాంతాల్లో, కర్ణాటకలో రెండు రోజులపాటు... నరక చతుర్దశిని, దీపావళిని జరుపుకొంటారు. తొలి రోజు నరక చతుర్దశి. నరకాసురుణ్ణి సత్యభామా సమేతుడై శ్రీకృష్ణుడు సంహరించిన కథ అందరికీ తెలిసినదే. ఆ రోజు ప్రతి ఇల్లు మంగళతోరణాలతో, రంగవల్లులతో కళకళలాతుడూ ఉంటుంది. అందరూ వేకువజామునే లేచి, అభ్యంగన స్నానాలు ఆచరిస్తారు. ఇష్ట దైవాన్ని పూజిస్తారు. సంధ్యా సమయంలో వీధి గుమ్మానికి ఇరువైపులా ప్రమిదలతో దీపాలను పెడతారు. వాటిని 'యమ దీపం' అంటారు. రెండవరోజు దీపావళి. భారతీయులందరూ జరుపుకొనే ముఖ్యమైన పర్వదినం. తొలినాటి మాదిరిగానే నువ్వుల నూనెతో అభ్యంగన స్నానం చేస్తారు. నువ్వుల నూనెలో లక్ష్మి, జలంలో గంగ ఉంటారనేది అనాది విశ్వాసం. నూతన వస్త్రాలను ధరించి, పూజా మందిరంలో, తులసికోట దగ్గర దీపాలను వెలిగిస్తారు. ఇష్టదేవతా ప్రార్థన చేస్తారు. సమీపంలోని ఆలయాలను సందర్శిస్తారు. పితృ దేవతలకు తర్పణాలు వదిలే సంప్రదాయం కూడా ఉంది. అనంతరం విందు భోజనాలు చేస్తారు. ప్రదోష సమయంలో ఇల్లు, వాకిలి చిమ్మి, కల్లాపు జల్లి, ముగ్గులు పెడతారు. పూజా మందిరంలో లక్ష్మి ప్రతిమను ఆరాధించి, వివిధ నైవేద్యాలు పెడతారు. ప్రమిదలలో దీపాలు వెలిగిస్తారు. ఆ దీపాల వరుసలను ప్రతి గుమ్మం ముందు అలంకరిస్తారు. పెద్దలు, పిల్లలు ఆనందోత్సాహాలతో బాణాసంచా వెలిగిస్తారు. ఈ దీపోత్సవం... మహాలయ పక్షంలో భూలోకానికి వచ్చిన పితృ దేవతలు తిరిగి స్వర్గానికి వెళ్ళడానికి వెలుగు చూపించడానికేననే అభిప్రాయం కూడా ఉంది. రాత్రి ఇంటిని శుభ్రపరిచి, పేరుకున్న చెత్తా చెదారాన్ని ఊడ్చి, వీధిలో పడేస్తారు. దీన్ని ఇంటిలో ఉన్న 'అలక్ష్మి'ని ఇంటి నుంచి బయటకు పంపించే ప్రక్రియగా భావిస్తారు. ఆ

## నేనిస్తా.. ఉద్యోగం



ఇటీవల బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌పై చేయి చేసుకున్న సీఐఎస్ఎఫ్ జవాన్ కుల్విందర్ కౌర్ అధ్యాయం ఇంకా సామాజిక మాధ్యమాల్లో నలుగుతూనే ఉంది. తన తల్లి సభ్యురాలిగా ఉన్న రైతు సంఘాలకు వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేసిందని కంగనాపై కుల్విందర్ కాస్త ఘాటుగానే స్పందించింది. దీంతో ఆమె ఉద్యోగం కోల్పోవడంతోపాటు అరెస్ట్ కూడా అయ్యింది. అయితే కుల్విందర్‌కు రోజురోజుకీ మద్దతు పెరుగుతున్నది. రైతుల కోసం నిర్భయంగా నిలబడిన మహిళకు తగిన గౌరవం దక్కాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.కుల్విందర్ చర్య సహేతుకమైనదని ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు విశాల్ దద్లానీ ఆమెకు మద్దతు తెలిపాడు. అంతేకాదు ఉద్యోగం కోల్పోయిన ఆమెకు జాబ్ ఆఫర్ చేశాడు. తాను హింసను ప్రోత్సహించను కానీ, ఆ మహిళా కానిస్టేబుల్ కోపాన్ని అర్థం చేసుకున్నానని విశాల్ ప్రకటించాడు. సీఐఎస్ఎఫ్ అధికారులు కుల్విందర్‌పై ఏదైనా చర్య తీసుకుంటే.. ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ పోస్ట్ చేశాడు.

## మేని మృదువుగా, అందంగా

**బంగాళాదుంప రసం:** మెత్తగా మిశ్రమంలా చేసిన బంగాళాదుంప గుజ్జు నుంచి రసం తీసి ముఖానికి రాసుకోవాలి. కాసేపయ్యాక కడిగేయాలి. ఈ రసంలో ఉండే విటమిన్ సి చర్మంపై నలుపును దూరం చేస్తుంది.

అరటిపండు: పండిన అరటిపండు గుజ్జు రెండు చెంచాలు, చెంచా చొప్పున గులాబీనీళ్లు, తేనె, పెరుగు తీసుకుని బాగా కలపాలి. దాన్ని ముఖానికీ, మెడకీ పూతలా వేసుకోవాలి. కాసేపయ్యాక చల్లటి నీళ్లతో కడిగేసుకుని మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఈ పూత వల్ల నలుపు తగ్గి, చర్మం మ ృదువుగా మారుతుంది.



**క్యారెట్:** దీన్నీ, బంగాళాదుంపని సమపాళ్లలో తీసుకుని ఉడికించాలి. తరవాత మెత్తగా చేసి అందులో కొద్దిగా పసుపూ, వంటసోడా, కాసిని గులాబీనీళ్లు చేర్చి పూతలా వేసుకోవాలి. ఇరవై నిమిషాలయ్యాక కడిగేయాలి. మేని మ ృదువుగా, అందంగా మెరిసి పోతుంది.

### రాజసాన్ని ఒలకబోస్తున్న క్రిస్టల్..

# మార్బుల్ టీ పాట్ సెట్లు





నూరిన పచ్చడి తీసి పెట్టాలన్నా, పులుసు కాచిపెట్టాలన్నా ఒకప్పుడు రాతిచిప్ప ఉండేది. గల్లుప్పు ఇల్లూ అదే. ఈ తరం మరిచిపోయిన ఆ రాతి వస్తువు తరహాలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్లు వస్తున్నాయిప్పుడు. రకరకాల రాళ్లతో చేసిన ఇవి రంగుల్లో, ఆకర్షణీయంగా కనిపించడమే కాదు ఘనంగా రాజసాన్నీ ఒలకబోస్తున్నాయి. వీటిలో టీ తాగడం మనసుకు ఉత్సాహాన్నే కాదు, సాంత్వననీ ఇస్తుందని నమ్మేవాళ్లూ ఉన్నారు. ఆ సంగతులేంటో మనమూ చూద్దాం.

కొత్తతరం ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకుంటూనే ఉంటుంది. అయితే నేల విడిచి సాము చేయకుండా, పాత కొత్తల మేళవింపుగా ముందుకు వెళ్లడం అన్నది ఇంటీరియర్ నుంచి ఇంట్లో వస్తువుల దాకా అన్నింటా ట్రెండుగా మారింది. ఆ కోవలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్‌లని చెప్పుకోవచ్చు. సహజ రాళ్లతో తయారైన ఇవి మామూలు పింగాణీ కప్పులతో పోలిస్తే చూసేందుకు భిన్నంగా, అందంగా కనిపిస్తాయి.

**రంగుకో రాయి**

నేలలో దొరికే విభిన్న రంగుల రాళ్లూ, ఉపరత్నాలతో ఈ టీ పాట్‌లు, కప్పు సాసర్ సెట్‌లను తయారు చేస్తున్నారు. తెలుపు, లేత గులాబీ మొదలు నారింజ, నీలంలాంటి నిండైన రంగుల దాకా ఉంటున్నాయిందులో. రాయి అంతా గీతలు ఉన్నట్టు కనిపించి, వివిధ వర్ణాల్లో దొరికే ఒక రకం సహజ రాయి ఆనిక్స్ కూడా ఈ కోవలో ఉంది. అంతేకాదు, క్వార్ట్ క్రిస్టల్లతోనూ, గ్రీన్ మార్బుల్‌తోనూ కూడా ఈ టీ సెట్లను తయారు చేస్తున్నారు. ఉపరత్నాల జాతికి చెందిన అగేట్, అమెథిస్ట్, లాపిస్‌లాజులి, జేడ్‌లాంటి ఖరీదైన రాళ్లనూ వీటిని రూపొందించడానికి వినియోగిస్తున్నారు.

ఒకప్పుడు రాజులు తమ పాత్రల కోసం వాడే, సంపదకు చిహ్నమైన అంబర్‌కూడా వీటిలో ఉంది. ఇక, పాత రాతిచిప్పలో వండినవి ఆరోగ్యాన్నిస్తాయని నమ్మితే, రకరకాల రాళ్లతో చేసిన ఈటీ కప్పులకు శారీరక మానసిక బలాన్ని చేకూర్చే శక్తులున్నాయని కొందరు విశ్వసిస్తున్నారు. నాచురల్ హీలింగ్ జెమ్‌స్టోన్ క్రిస్టల్ కప్‌లుగా పిలిచే ఇవి, సానుకూల ఆలోచనలను కలిగించి మానసిక సాంత్వన చేకూర్చడంతో పాటు ఆరోగ్యాన్నీ, అదృష్టాన్నీ అందిస్తాయని అంటారు. ఫెంగ్ షుయ్‌ప్రకారం గ్రీన్ మార్బుల్ సంపదకు, ప్రశాంతతకు ప్రతిరూపమట.

ఈ టీ పాట్ సెట్ల అలంకరణకు మెరిసే ఖరీదైన రాళ్లతో పాటు ఇత్తడి, వెండి, బంగారంలాంటి లోహాలనూ వాడుతున్నారు. వీటిని ఏ మెటీరియల్‌తో చేశారు%ె% వాటి అలంకరణకు ఏం వాడారు అన్నదాన్ని బట్టి వేల నుంచి లక్షల రూపాయల దాకా ఖరీదు చేస్తున్నాయి. మనం తాగేందుకే కాదు, బహుమతిగా ఇచ్చేందుకూ సూపర్‌గా సూటయ్యే వీటిని చూస్తుంటే మీకూ ఓ సిప్ వేయాలనిపిస్తోంది కదూ!



## మెడనొప్పా...ఒత్తిడేమో



మనం గమనించం కానీ... మనకు ఎదురయ్యే కొన్ని సమస్యలు ఒత్తిడి లక్షణాలే. ఇంతకీ అవేంటో చూడండి.

తలనొప్పి: ఒత్తిడికి ఇది ప్రధాన సంకేతం. దాంతోపాటూ శరీరంలోని కండరాలన్నీ బిగుసుకుపోయినట్లుగా అనిపిస్తాయి. తలనొప్పి తాత్కాలికంగా కాకుండా ఎక్కువ సమయం ఉంటే ఒత్తిడి సంకేతంగా భావించి చికిత్స తీసుకోవాలి.

మెడ నొప్పి: కంప్యూటర్‌తో గంటల తరబడి పనిచేస్తే, మెడ కండరాలు ఒత్తిడికి గురై నొప్పి పుడతాయి. మెడ పట్టేసినట్లు అవుతుంది. నొప్పి విపరీతంగా ఉంటే ఒత్తిడిగా ఉన్నారేమో గమనించుకోవాలి. మెడకు సంబంధించిన వ్యాయామాలు చేయాలి. ఒత్తిడీ తగ్గించుకోవాలి.

కళ్లు అదరడం: ఇది కూడా ఒత్తిడికి సంకేతమే. నిర్లక్ష్యం చేస్తే కళ్ల వెంబడి నీళ్లు కారడం, దురదా వంటివీ తప్పవు. అందుకే కంప్యూటర్‌తో పనిచేసేవారు ప్రతి గంటకోసారి కళ్లకు విశ్రాంతి ఇవ్వాలి. కాసేపు కళ్లు మూసుకుని ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గడంతోపాటూ విశ్రాంతి అందుతుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


# పడిపోయిన డిమాండ్.. 80 వేలకు దిగొచ్చిన పసిడి



**న్యూఢిల్లీ- నవభూమి:** గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరలు ఎట్టకేలకు దిగొచ్చింది. ధరలు గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో సామాన్యులు కొనుగోళ్లకు ముందుకురాకపోవడంతో డిమాండ్ అనూహ్యంగా పడిపోయింది. దీంతో ధరలు తగ్గాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది.
ఢిల్లీ బులియన్ మార్కెట్లో శుక్రవారం ఒకేరోజు తులం బంగారం ధర రూ.1,150 తగ్గి రూ.80,050కి దిగింది. బంగారంతోపాటు వెండి కూడా భారీగా తగ్గింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల కొనుగోలుదారులు కొనుగోళ్లకు దూరంగా ఉండటంతో కిలో వెండి ఏకంగా రూ.2,000 తగ్గి రూ.99,000కి తగ్గింది. అంతకుముందు వెండి రూ.1.01 లక్షలుగా ఉన్నది. ఆభరణాలు, రిటైలర్ల నుంచి డిమాండ్ పడిపోవడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో బలహీనంగా ఉండటం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ఆభరణాల విక్రయదారుడు వెల్లడించారు.




## ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ - ఆర్థిక ఫలితాలు సెప్టెంబరు 30, 2024తో ముగిసిన త్రైమాసిక అర్ధ సంవత్సరానికి లాభాలు

**న్యూఢిల్లీ- నవభూమి:** ఐడిబిఐ బ్యాంక్ 2025 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం ఆర్థిక ఫలితాలను నేడు ప్రకటించింది. ఈ ం2 ఫీ%25కి నికర లాభం 1,868 కోట్లుగా ఉండగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 39% వృద్ధిని నమోదు చేసింది. నిర్వహణ లాభం 45% వృద్ధితో 3,006 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్ 4.87% నమోదు కాగా, నికర వడ్డీ ఆదాయం 26% వృద్ధితో ?3,875 కోట్లకు చేరుకుంది. అదే విధంగా 2-2024కి 4.22%తో పోలిస్తే %ాు%2-2025కి డిపాజిట్ ధర 4.66%గా ఉంది. ఇది ఏడాది నుంచి ఏడాదికి 72 వృద్ధితో 21.98% వద్ద ఉంది. ఆస్తులపై రాబడి1.97%, 38 ఎజూం% ఏడాది నుంచి ఏడాదికి వృద్ధితో, ఈక్విటీపై రాబడి (%=ాజు%) 20.35%, ఏడాది నుంచి ఏడాదికి వృద్ధితో 130 %ఎజూం% వద్ద ఉన్నాయి. అదే విధంగా 2-2024లో ?3,066 కోట్ల నుంచి నికర వడ్డీ ఆదాయం 2-2025లో 26% మెరుగుపడి ?3,875 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్-2024లో 4.33%తో పోలిస్తే 2-2025లో 54 ద్వారా 4.87%కి మెరుగుపడింది. నికర % నిష్పత్తి సెప్టెంబరు 30, 2023 నాటికి 0.39% నుంచి సెప్టెంబరు 30, 2024 నాటికి 0.20%కి మెరుగుపడింది. అలాగే 99.42%, ఏడాది నుంచి ఏడాదికి మెరుగుపడి 32 పాయింట్లకు చేరుకుంది.

## రూ.6.80 లక్షల కోట్లు ఆవిరి

**న్యూఢిల్లీ- నవభూమి:** భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 927 పాయింట్లకు పైగా క్షీణించింది. చివరికి 662.87 పాయింట్ల నష్టంతో 79,402.29 వద్ద స్థిరపడింది. దాంతో సూచీ 80,000 కీలక స్థాయిని చేజార్చుకుంది. నిఫ్టీ సైతం 218.60 పాయింట్లు కోల్పోయి 24,180.80 వద్ద ముగిసింది. నిరాశాజనక త్రైమాసిక ఆర్థిక ఫలితాలు, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల ఉపసంహరణ నేపథ్యంలో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున అమ్మకాలకు పాల్పడటం ఇందుకు ప్రధాన కారణం. అలాగే, ఎనర్జీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఇండస్ట్రియల్ రంగ షేర్లలో భారీ నష్టాలు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు మళ్లీ పెరుగుతుండటం కూడా ట్రేడింగ్ సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి. అమ్మకాల హోరులో ఈక్విటీ ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6.80 లక్షల కోట్లకు పైగా తగ్గి రూ.436.98 లక్షల కోట్లకు (5.20 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఈ వారంలో సెన్సెక్స్ 1,822.46 పాయింట్లు (2.24 శాతం), నిఫ్టీ 673.25 పాయింట్లు (2.70 శాతం) క్షీణించాయి. సూచీలు నష్టపోవడం వరుసగా ఇది నాలుగో వారం. ఈ నెలలో ఇప్పటివరకు సూచీలు 6.5 శాతం నష్టపోయాయి. కొవిడ్ సంక్షోభం తర్వాత మార్కెట్‌కు ఇదే అత్యంత గడ్డు నెల. కాగా ముమ్ముందు సూచీలు మరింత పతనమయ్యే అవకాశాలు ఉన్నాయని ఈక్విటీ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.టీవీ చానల్స్, పత్రికల్లో స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై సలహాలు, సూచనలు ఇచ్చే రీసెర్చ్ అనలిస్టులు (ఆర్ఏ), ప్రాక్సీ అడ్వైజర్ల (పీఏ)కు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ చెక్ పెడుతోంది. ఇక ఎవరు పడితే వారు ఈ అవతారాలు ఎత్తేందుకు వీల్లేదు. సెబీ వద్ద నమోదైన రీసెర్చ్ అనలిస్టులు, ప్రాక్సీ అడ్వైజర్లు మాత్రమే ఇక సలహాలు, సూచనలు ఇవ్వాలి. పైగా వారు ప్రతి నెల, ఆరు నెలలకు ఒకసారి నిర్ణీత ఫార్మాట్‌లో తమ పూర్తి వివరాలను సెబీ, రీసెర్చ్ అనలిస్ట్ అడ్మినిస్ట్రేషన్ అండ్ సూపర్‌వైజరీ బాడీల (ఆర్ఏఏఎసబీ)కు సమర్పించాలి. ప్రతి ఏడాది మార్చి 31, సెప్టెంబరు 30తో ముగిసే ప్రతి ఆరు నెలలకు ఈ నిర్ణీత ఫార్మాట్ సమర్పించాలి. ఆ తర్వాత కూడా ప్రతి నెలా తమ వివరాలు సమర్పించాలని సెబీ స్పష్టం చేసింది.



## 2024 ఆర్థిక సంవత్సరంలో సత్య నాదెళ్లకు రూ.665 కోట్ల పారితోషికం

**కాలిఫోర్నియా-నవభూమి:** అమెరికన్ టెక్నాలజీ దిగ్గజ కంపెనీ మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈఓ అయిన తెలుగు తేజం సత్య నాదెళ్ల.. 2024 జూన్ 30 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం 7.91 కోట్ల డాలర్ల (రూ.665.15 కోట్లు) భారీ పారితోషికాన్ని అందుకున్నారు. యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎసఈసీ)కి మైక్రోసాఫ్ట్ ఈ విషయాన్ని గురువారం వెల్లడించింది. నాదెళ్ల వార్షిక ప్యాకేజీ 2023 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 63 శాతం పెరిగింది. అంతేకాదు, 2014లో మైక్రోసాఫ్ట్ సారథిగా పగ్గాలు చేపట్టిన తర్వాత కాలంలో నాదెళ్ల అందుకున్న అత్యధిక పారితోషికమిదే. 2014 ఆర్థిక సంవత్సరంలో ఆయనకు 8.4 కోట్ల డాలర్ల ప్యాకేజీ లభించింది.




**90 శాతం స్టాక్స్ కేటాయింపులే..**

ఈ ఏడాది పారితోషికంలో నాదెళ్ల వేతన రూపంలో అందుకోనున్నది కేవలం 25 లక్షల డాలర్లే. కాగా, కంపెనీ షేర్ల రూపంలో లభించిన వాటానే 90 శాతం (7.1 కోట్ల డాలర్లు)గా ఉంది. గత ఏడాదిలో లభించిన 3.9 కోట్ల డాలర్ల స్టాక్స్ పోలిస్తే, ఈ ఏడాది కేటాయింపులు దాదాపు రెట్టింపయ్యాయి. నాదెళ్ల సారథ్యంలో కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో కంపెనీ పురోగతి, చాట్‌జీపీటీని రూపొందించిన ఓపెన్‌ఏఐలో పెట్టుబడులు మార్కెట్లో మైక్రోసాఫ్ట్ స్థానాన్ని మరింత బలోపేతం చేశాయి. దాంతో నాదెళ్లకు స్టాక్స్ రూపంలో ప్రోత్సాహకాలూ భారీగా పెరిగాయి. ఈ మధ్యనే మైక్రోసాఫ్ట్‌లో సైబర్ భద్రత సమస్యలు తలెత్తాయి. అందుకు బాధ్యత వహిస్తూ నాదెళ్ల తన నగదు ప్రోత్సాహకాలను సగానికి (1.06 కోట్ల డాలర్ల నుంచి 52 లక్షల డాలర్లకు) తగ్గించుకున్నారు. అయినప్పటికీ, ఆయన వార్షిక పారితోషికం భారీగా పెరగడం గమనార్హం.

# కెనాన్ ఇండియా 'గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్'



**న్యూఢిల్లీ- నవభూమి:** పర్యావరణ సుస్థిరత పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, కెనాన్ ఇండియా తన 'గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్' కార్యక్రమంలో భాగంగా 50,000 మొక్కలను నాటి విజయవంతంగా సంరక్షించానని నేడు ప్రకటించింది. పచ్చని భవిష్యత్తును పెంపొందించే దిశలో జులై 2019లో ప్రారంభించిన 'గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్' ఇనిషియేటివ్ ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా, కెనాన్ ఇండియా తన ప్రత్యక్ష వినియోగదారులకు విక్రయించే ప్రతి లేజర్ కాపీయర్ లేదా మల్టీ-ఫంక్షన్ డివైజ్ కోసం ఒక మొక్కను నాటింది.ప్రారంభించినప్పటి నుంచి, కెనాన్ ఇండియా ఏడాదికి 10,000 మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా మారేవరకు కాపాడేందుకు కట్టుబడి ఉంది. ఈ నిబద్ధతకు కట్టుబడి, సంస్థ ఐదేళ్లలో 50,000 మొక్కలు నాటింది. ప్రతి చెట్టు కెనాన్ అధిక-నాణ్యత లేజర్ కాపీయర్ ఆధారిత మల్టీఫంక్షనల్ ప్రింటర్‌లపై వినియోగదారులు కలిగి ఉన్న నమ్మకాన్ని సూచిస్తుంది. అదనంగా, 2020లో, కెనాన్ ఇంక్. (జపాన్) ఎన్విరాన్‌మెంటల్ కమిటీ పర్యావరణ సుస్థిరతకు చేసిన కృషికి 'గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్' ప్రయత్నాన్ని గౌరవించింది. ఈ మైలురాయిపై కెనాన్ ఇండియా అధ్యక్షుడు సీఈఓ తోషియాకి నోమురా మాట్లాడుతూ, "కెనాన్ ఇండియాలో సమాజానికి తిరిగి ఇచ్చే స్ఫూర్తి మా కార్పొరేట్ విలువలలో లోతుగా పొందుపరచబడి ఉంది. ప్రపంచ-స్థాయి ఉత్పత్తులను, సేవలను అందించడంతో పాటు, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మా కార్పొరేట్ ఫిలాసఫీ 'క్యోసీ' తరహాలో సముదాయాల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. మా ఫ్లాగ్‌షిప్ 'గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్' ప్రయత్నం ద్వారా, మా ప్రత్యక్ష వినియోగదారునికి విక్రయించే ప్రతి లేజర్ కాపీయర్ ఆధారిత మల్టీఫంక్షనల్ ప్రింటర్ల కోసం ఒక చెట్టును నాటడం ద్వారా వారితో కలిసి పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో మేము విజయం సాధించాము. మా 'గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్' (%+జు%) ప్రయత్నంలో ఈ ముఖ్యమైన మైలురాయిని వేడుకగా ఆచరించుకునేందుకు మేము సంతోషిస్తున్నాము. ఇది ప్రారంభించిన నాటి నుంచి ఐదు ఐదేళ్ల లోపు 50,000 మొక్కలు నాటాము. ఈ చొరవ పచ్చటి మరింత స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో మా వినియోగదారులతో భాగస్వామిగా ఉండటానికి మాకు సాధికారత కల్పిస్తుంది" అని వివరించారు.ట్రీ ప్లాంటేషన్ చొరవను మెరుగుపరిచే ప్రయత్నంలో, కెనాన్ ఇండియా జియో ట్యాగింగ్‌ను ప్రవేశపెట్టింది. వినియోగదారులు వారి సహకారాన్ని మరింత సన్నిహితంగా ట్రాక్ చేసేందుకు నిమగ్నమవ్వడానికి వీలు కల్పిస్తుంది. వినియోగదారులకు జారీ చేసిన సర్టిఫికెట్‌లపై క్యూఆర్ కోడ్‌ని చేర్చడాన్ని కొనసాగించింది. దాన్ని స్కాన్ చేసినప్పుడు, వాటిని వర్చువల్ ఫారెస్ట్ పేజీకి మళ్లిస్తుంది. వారి కంపెనీ పేరును నమోదు చేయడం ద్వారా, వారు తమ తరపున నాటిన చెట్ల అన్ని జియోట్యాగ్ చేయబడిన వివరాలను పొందవచ్చు. ఇది మరింత ఇంటరాక్టివ్ పారదర్శక అనుభవాన్ని అందిస్తుంది.ఈ ప్రయత్నం గురించి కెనాన్ ఇండియా ప్రొడక్ట్ అండ్ కమ్యూనికేషన్ సీనియర్ డైరెక్టర్ సి సుకుమారన్ మాట్లాడుతూ, "ప్రింటింగ్ విభాగంలో అగ్రగామిగా, సామాజిక బాధ్యత కలిగిన సంస్థగా, పర్యావరణంపై మా వ్యాపార ప్రభావాన్ని సమతుల్యం చేయడం చాలా అవసరమని మేము విశ్వసిస్తున్నాము. మేము వినూత్న సాంకేతికతలు, పరిష్కారాలతో మా వినియోగదారులను ప్రభావితం చేస్తూనే, మా సహకారం పరిశ్రమకు గ్రహానికి ప్రయోజనం చేకూర్చేలా చేస్తుంది. మేము మా "గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్" చొరవలో గొప్ప పురోగతిని సాధించడం ద్వారా తద్వారా స్థిరమైన వ్యాపారం పట్ల మా నిబద్ధతను తెలియజేస్తాము. 'గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్' చొరవ ద్వారా లేజర్ కాపీయర్ ఆధారిత మల్టీఫంక్షనల్ ప్రింటర్‌లను విక్రయించడం అనేది మా వినియోగదారుల అచంచలమైన మద్దతు లేకుండా, ఈ మైలురాళ్లు మా నిరంతర నాయకత్వం సాధ్యపడేది కాదు" అని పేర్కొన్నారు.'గ్రీన్ ఎన్విరాన్‌మెంట్ టుగెదర్' చొరవతో పాటు, పర్యావరణ అనుకూల వ్యాపార సమర్పణల శ్రేణి తక్కువ విద్యుత్ వినియోగం ద్వారా పర్యావరణంపై కార్బన్ పాదముద్రను తగ్గించడంలో కెనాన్ సహాయపడుతుంది. ఈ ఉత్పత్తులు చిన్న, మధ్యతరహా సంస్థల నుంచి పెద్ద కార్పొరేట్‌ల లేజర్ కాపీయర్ ఆధారిత మల్టీఫంక్షనల్ ప్రింటర్ల వరకు పరిశ్రమలకు ఒక వరం తదుపరి ఆధిపత్యం స్పృహతో కూడిన కస్టమర్ ఆఫర్‌లను తీసుకురావడంలో సహాయపడతాయి.

# టీవీఎస్ సంస్థ నుంచి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్.. త్వరలో అందుబాటులోకి న్యూ మోడల్..!




**న్యూఢిల్లీ- నవభూమి:** టీవీఎస్ సంస్థ త్వరలో మరో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. టీవీఎస్ ప్రస్తుతం దాని పోర్ట్‌ఫోలియో %ఱుబఎవ% లో ఒకే ఒక ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కలిగి ఉంది. మార్కెట్‌లో వినియోగదారుల నుంచి కూడా దానికి అద్భుతమైన స్పందన కనిపిస్తోంది. ఇప్పుడు ఆ కంపెనీ తన పోర్ట్‌ఫోలియోకు కొత్త మోడల్‌ను జోడించాలని యోచిస్తోంది.టీవీఎస్ కంపెనీ వెల్లడించిన వివరాల ప్రకారం.. మార్చి 2025 నాటికి కొత్త మోడల్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. ఈ విషయం గురించి ఇన్వెస్టర్ కాల్‌లో ధృవీకరించబడింది. కంపెనీ టాప్ ఎగ్జిక్యూటివ్ దాని ప్లాన్‌ల గురించి మాట్లాడారు. కంపెనీ చాలా వేరియంట్లలో విక్రయించనుందని చెప్పారు. భారతదేశంలో చాలా సక్సెస్ అయ్యిందన్నారు.టీవీఎస్ కంపెనీ %శ% స్పోర్ట్స్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కూడా విడుదల చేసింది. అయితే ఉత్పత్తికి సంబంధించిన సమస్యల కారణంగా దాని డెలివరీలు ప్రారంభం కాలేదు. కంపెనీ ఎలక్ట్రిక్ బైక్‌ను కూడా ప్రారంభించనుంది. ఈ రాబోయే బైక్ సరసమైన ధరల్లో అందుబాటులో ఉండే అవకాశం ఉంది. కంపెనీ జుపిటర్ ఎలక్ట్రిక్ వెర్షన్‌ను, ఎలక్ట్రిక్ ను కూడా పరిచయం చేయవచ్చు.

## బంగారం కొంటున్నారా.. తక్కువ ధర ఎక్కడంటే..

**న్యూఢిల్లీ- నవభూమి:**బంగారం అంటే భారతీయులకు ఎంతో ఇష్టం. ఏ మాత్రం డబ్బులు ఉన్నా పసిడి కొన్ని పెట్టుకుందామనుకుంటారు. భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా.. మన దగ్గర ఉన్న బంగారమే ఆస్తి అవుతుందని చాలా మంది పేద, మధ్య తరగతి ప్రజలు సైతం బంగారం కొనేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలు బంగారం కొనేటప్పుడు చూసేది ధర, గతంలో ధర ఎలా ఉంది, భవిష్యత్తులో తగ్గుతుందా, పెరుగుతుందా అని ఆలోచిస్తూ ఉంటారు. ఇలా గత కొద్దిరోజులుగా బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూసి పెరిగితే కొద్ది రోజులు ఆగుదామని, ధర తగ్గితే వెంటనే కొనుగోలు చేస్తుంటారు. మరి ఈరోజు (26 అక్టోబర్ 2024) బంగారం, వెండి ధరలు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలతో సహా, దేశంలోని ప్రధాన నగరాల్లో ఏ విధంగా ఉన్నాయో చూద్దాం.
బంగారం ధరలు ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ పరిస్థితుల్లో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, నగల మార్కెట్‌లతో సహా అనేక పరిణామాల ప్రభావం బంగారం, వెండి ధరలపై ఆధారపడి ఉంటాయి.

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధర**

హైదరాబాలో 22 క్యారెట్ల బంగారం ధర చూసుకుంటే అక్టోబర్ 25 గురువారం ధరతో పోలిస్తే అక్టోబర్ 26 శుక్రవారం బంగారం ధర పెరిగింది. గ్రాముకు ఒక రూపాయి ధర పెరిగింది. గ్రాము బంగారం ధర రూ.7,296గా ఉండగా, పది గ్రాముల బంగారం ధర రూ.72,960గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర గ్రాము 7,959గా ఉండగా, పది గ్రాముల బంగారం ధర రూ.79,590గా ఉంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖ పట్నంతో పాటు తెలంగాణలోని వరంగల్ లో కూడా కొనసాగుతున్నాయి.
దేశ రాజధాని ఢిల్లీలో 22, 24 క్యారెట్ల బంగారానికి సంబంధించి గురువారంతో పోలిస్తే శుక్రవారం గ్రాముకు రూపాయి పెరిగింది. 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ. 7,311గా ఉంది. పది గ్రాముల బంగారం ధర రూ.73,110గా ఉంది. 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర ఢిల్లీలో రూ.7,979గా ఉంది. అదే పది గ్రాముల బంగారం అయితే రూ.79,740గా ఉంది.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర గ్రాము రూ.7,296గా ఉంది. అదే పది గ్రాముల బంగారం ధర రూ.72,960గా ఉంది. ప్యూర్ గోల్డ్ 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర రూ.7,959గా ఉంది. పది గ్రాముల బంగారం ధర రూ.79,590గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూ. 7,296గా ఉండగా, పది గ్రాముల బంగారం ధర రూ.72,960గా ఉంది. అదే 24 క్యారెట్ల బంగారం అయితే గ్రాము ధర రూ.7,959కు చేరుకోగా, పది గ్రాముల బంగారం ధర రూ.79,590గా ఉంది.దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి ధరలు చూస్తే.. గురువారంతో పోలిస్తే శుక్రవారం ధర స్వల్పంగా తగ్గింది. దీంతో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖపట్టణంతో పాటు తెలంగాణలోని వరంగల్ నగరాల్లో నేడు వెండి ధర కిలో రూ.1,06,900గా ఉంది.

# ఒప్పో నుంచి మరో బడ్జెట్ ఫోన్.. ఒప్పో ఏ3ఎక్స్ 4జీ.. ఇవీ డిటెయిల్స్..!



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో భారత్ మార్కెట్లోకి మరో బడ్జెట్ ఫోన్ తీసుకొచ్చింది. ఒప్పో తన ఒప్పో ఏ3ఎక్స్ 4జీ ఫోన్ క్వాల్‌కామ్ ఒక్టాకోర్ స్నాప్ డ్రాగన్ 6ఎస్ జెన్ 1 ప్రాసెసర్ తో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ కలర్ ఓఎస్ 14 వర్షన్ పై పని చేస్తుంది. 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5100 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. ఒప్పో ఏ3ఎక్స్ 4జీ ఫోన్ 8-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ కెమెరా, 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.8,999, 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,999లకు లభ్యం అవుతుంది.ఒప్పో ఏ3ఎక్స్ 4జీ ఫోన్ 100 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. 8-మెగా పిక్సెల్ రేర్ కెమెరా విత్ 78 డిగ్రీ ఫీల్డ్ ఆఫ్ వ్యూ, 5-మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరా వాటర్ డ్రాప్ స్టైల్ కటౌట్ విత్ 78 డిగ్రీ ఫీల్డ్ ఆఫ్ వ్యూలో ఉంటుంది. మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఫోన్ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. 4జీ ఎల్టీఈ, డ్యుయల్ బాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.0, జీపీఎస్ కనెక్టివిటీ, యూఎస్బీ టైప్ సీ పోర్ట్, 3.5 ఎంఎం హెడ్ ఫోన్ పోర్ట్ ఉంటాయి. ఈ-కంపాస్, ప్రాగ్జిమిటీ సెన్సర్, యాక్సెలరో మీటర్, అంబియెంట్ లైట్ సెన్సర్ ఉంటాయి. సెక్యూరిటీ, బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటాయి.

## ఇరాన్‌పై దాడులు.. ఇజ్రాయెల్‌లో మోగుతున్న సైరన్లు



**టెహ్రాన్-నవభూమి:** పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ దేశంపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ శనివారం టెహ్రాన్‌పై విరుచుకుపడిన సంగతి తెలిసిందే.
ఈ నేపథ్యంలో ఇరాన్, ఆ దేశ మద్దతున్న గ్రూప్‌లైన హమాస్, హెజ్‌బొల్లా నుంచి క్షిపణులు, డ్రోన్లు దూసుకురావొచ్చని నెతన్యాహు సేనలు అంచనా వేస్తున్నాయి. దాంతో లెబనాన్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో రాకెట్ సైరన్లు మోగుతున్నాయి. అలాగే లెబనాన్ వైపు నుంచి దూసుకొచ్చిన నాలుగు డ్రోన్లను అడ్డుకున్నామని ఐడీఎఫ్ తెలిపింది.
మరోపక్క ఇజ్రాయెల్‌పై స్పందించే విషయంలో తాము తొందరపడమని, అలాగే సంకోచించమని ఇరాన్ ఎంపీ అహ్మద్ అజ్జమ్ వెల్లడించారు. "మమ్మల్ని మేం రక్షించుకునే హక్కు ఉంది. దానికి తగ్గట్టే మేం స్పందిస్తాం" అని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇద్దరు సైనికులు చనిపో యారని ఇరాన్ వెల్లడించింది.
టెహ్రాన్‌లోని దాదాపు 20 లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. దాదాపు 100 యుద్ధ విమానాలను ప్రయోగించి బాంబులు జారవిడిచింది. ఇరాన్‌కు చెందిన డ్రోన్ ఫ్యాక్టరీలు, బాలిస్టిక్ క్షిపణి తయారీ, ప్రయోగ కేంద్రాలపై విరుచుకుపడింది. ఈ దాడుల్లో దక్షిణ టెహ్రాన్‌లోని ఓ డ్రోన్ ఫ్యాక్టరీ పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. అయితే, ఐడీఎఫ్ దాడుల కారణంగా తమకు నష్టం స్వల్ప స్థాయిలోనే ఉందని ఇరాన్ వెల్లడించింది. ఇక ఈ దాడుల్ని సౌదీ అరేబియా, యూఏఈ, పాక్ వంటి దేశాలు ఖండించాయి.

## తెలంగాణలో 'బాలకృష్ణ స్టూడియో'

**హైదరాబాద్-నవభూమి:** నందమూరి బాలకృష్ణ తెలంగాణలో ఫిలిం స్టూడియో నిర్మించే ఆలోచనలో ఉన్నట్లుగా శనివారం ఉదయం నుండి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. మరి ఈ వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియదు కానీ.. అప్పుడే ఈ వార్తలపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విషయం లోకి వస్తే..నందమూరి బాలకృష్ణ తెలంగాణలో ఫిలిం స్టూడియో నిర్మించే ఆలోచనలో ఉన్నట్లుగా శనివారం ఉదయం నుండి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ ప్రతిపాదనలకు రెవెన్యూ శాఖ ఆమోదముద్ర వేసి ప్రధాన కార్యదర్శికి పంపినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. శనివారం జరిగే కేబినెట్ సమావేశం లో తెలంగాణ కేబినెట్ దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉందనేలా ఒకటే వార్తలు. మరి ఇందులో ఎంత నిజం ఉందనేది.. తెలంగాణ కేబినెట్ భేటీ అనంతరం క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు 1974లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అన్నపూర్ణ స్టూడియోస్ భూములు పొందారు. స్టూడియో 1976లో ప్రారంభించబడింది. దాదాపు అదే సమయంలో, ఎన్టీఆర్ ఆర్టీసి క్రాస్ రోడ్స్ దగ్గరలో రామకృష్ణ సినీ స్టూడియోని నిర్మించారు. 'దాన వీర శూర కర్ణ' షూటింగ్‌తో రామకృష్ణ సినీ స్టూడియో ప్రారంభమైంది. ఆ ప్రారంభోత్సవ వేడుకకు తమిళ లెజెండ్ ఎంజిఆర్ కూడా హాజరయ్యారు. ఆ తర్వాత, నెమ్మదిగా ఆ ప్రాంతం వాణిజ్య కేంద్రంగా మారింది. 'దాన వీర శూర కర్ణ' నిర్మించే నాటికి అది ఒక చిన్న స్టూడియో. అక్కడ భూమి అందుబాటులో లేకపోవడంతో విస్తరణ కష్టంగా మారింది. ఆ తరువాత ఎన్టీఆర్ నాచారంలో పెద్ద స్టూడియో నిర్మించారు. దీనికి రామకృష్ణ హార్టికల్చరల్ సినీ స్టూడియో అని పేరుంది. అక్కడ పౌరాణిక సినిమాల షూటింగ్‌కు అనువైన శాశ్వత సెట్లు ఉన్నాయి. అయితే ఈ రెండు స్టూడియోలలో ఎన్టీఆర్, బాలకృష్ణ సినిమా షూటింగ్‌లు మాత్రమే జరిగాయి.ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు, స్టూడియో ఆయన సభా వేదికగా మారింది. ఇక ఇప్పుడు బాలకృష్ణ కూడా స్టూడియో నిర్మించే ఆలోచనలో ఉన్నాడని తెలుస్తోంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే ఎప్పుడైతే ఈ వార్తలు సోషల్ మీడియా ద్వారా బయటికి వచ్చాయో.. ఈ స్టూడియోపై విభిన్న వాదనలు వినిపిస్తున్నాయి.





## ఐడీఎఫ్ దాడుల్లో ఇద్దరు సైనికులు మృతి.. ప్రకటించిన ఇరాన్

**ఇరాన్-నవభూమి:** ఇరాన్ పై ప్రతికారేచ్ఛతో రగిలిపోతున్న ఇజ్రాయెల్.. అన్నంత పనీ చేసింది. టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఇరాన్‌కు చెందిన సైనిక స్థావరాలే లక్ష్యంగా శనివారం తెల్లవారుజామున నుంచి ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఇద్దరు సైనికులు మరణించినట్లు ఇరాన్ తాజాగా ప్రకటించింది.కాగా, ఈనెల 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దాదాపు 200 మిసైల్స్‌ను టెల్‌అవీవ్‌పై ప్రయోగించింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ అప్పట్లోనే ప్రతిజ్ఞ చేసింది. తాజాగా ఇరాన్‌పై ఐడీఎఫ్ ఎదురుదాడులతో విరుచుకుపడింది. మరోవైపు తాజా దాడులపై ఇరాన్ స్పందించింది. మూడు సైనిక స్థావరాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు తెలిపింది. ఈ దాడుల్లో పరిమితి స్థాయిలో మాత్రమే నష్టం వాటిల్లిందని వెల్లడించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ ప్రకటన చేసింది.

విమాన రాకపోకలు రద్దు..మరోవైపు ఐడీఎఫ్ ప్రతీకార దాడుల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌కు రాకపోకలు సాగించే అన్ని విమానాలను రద్దు చేసింది పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, భద్రతా సమస్యల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. తదుపరి నోటీసులు వచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ పౌర విమానయాన సంస్థ ప్రతినిధి జాఫర్ యాజర్లో వెల్లడించారు. అన్ని మార్గాల్లోని విమానాలను రద్దు చేసినట్లు స్పష్టం చేశారు.

## మా ఎమ్మెల్యేలకు కోట్లు ఆఫర్ చేశారు.. అజిత్ వర్గంపై కాంగ్రెస్ ఫైర్



**న్యూఢిల్లీ- నవభూమి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ మరోసారి ఎమ్మెల్యేలను ఆకర్షించేందుకు కోట్ల రూపాయలు ఎర చూపుతున్నారనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. అజిత్ పవార్‌సారథ్యంలోని ఎన్‌సీపీలోకి చేరాలని తమ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు కోట్ల రూపాయలు ఆఫర్ చేసినట్టు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. న్యూఢిల్లీలో శనివారంనాడు జరిగిన మీడియా సమావేశంలో మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి రమేష్ చెన్నెతాల ఆ ఆరోపణలు చేశారు. ఇది సిగ్గుచేటైన వ్యవహారమని అన్నారు.ఎన్‌సీపీలోకి చేరాలంటూ ఇద్దరు ఎమ్మెల్యేలకు కోట్ల రూపాయలు ఆఫర్ చేసినట్టు వార్తలు వచ్చాయి. ఇది ఫిరాయింపుదారుల చట్టం కిందకు వస్తుంది. దీనిపై హోం శాఖ ఇన్‌చార్జిగా ఉన్న ముఖ్యమంత్రి (ఏక్‌నాథ్ షిండే) ఎందుకు మౌనంగా ఉన్నారు? అసలు ఏమి జరిగిందో చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉంది" అని చెన్నితాల ప్రశ్నించారు. ముడుపులు ఇవ్వచూపడం, తీసుకోవడం రెండూ కూడా నేరపూరిత చర్యలు కిందే వస్తాయని అన్నారు. కాగా, చెన్నితాల ఆరోపణలపై అజిత్ పవార్ ఎన్సీపీ ఇంకా స్పందించలేదు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ బీజేపీ-ఏక్‌నాథ్ షిండే శివసేన-అజిత్ పవార్ ఎన్‌సీపీతో కూడిన 'మహాయుతి కూటమి', ఉద్ధవ్ థాకరే సారథ్యంలోనే శివసేన, శరద్ పవార్ ఎన్‌సీపీ, కాంగ్రెస్‌తో కూడిన 'మహా వికాస్ అఘాడి' కూటమి మధ్య ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించడంతో పాటు 'మహావికాస్ అఘాడి' అభ్యర్థుల తరఫున ఎన్నికల్లో ప్రచారానికి నిర్ణయించింది. 288 సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి.

## సైబర్ వల.. బతుకులు విలవిల!

**న్యూఢిల్లీ- నవభూమి:**"రూ.లక్షల్లో కాదు.. కోట్లలో వేతనాలు. కూర్చున్న చోట నుంచి కదలాల్సిన పని కూడా లేదు. అలుపెరుగకుండా ఆయాసం లేకుండా పని చేసుకునే వెసులుబాటు. రండి! చేరండి!" ఇవీ.. సోషల్ మీడియాలో తరచుగా కనిపించే ప్రకటనలు. వీటిని నమ్మి.. రూ.కోట్లకు ఆశపడి ఈ ప్రకటనల వలలో చిక్కితే ఇక అంతే!. సైబర్ నేర సామ్రాజ్యంలో బానిసలుగా బతకాల్సిందే. ఇలా.. ఆగ్నేయాసియాలోని సైబర్ ముఠాల వలలో చిక్కుకుని ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 29 వేల మంది భారతీయులు కనిపించకుండా పోయారు. 2022, జనవరి నుంచి 2024 మధ్య వీరంతా మిస్సయినట్టు తాజాగా ఓ నివేదిక పేర్కొంది. ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామంటూ సైబర్ మాయగాళ్లు వీరిని మోసం చేసినట్టు నివేదిక వెల్లడించింది.

'వెబ్ ఆఫ్ డిసీట్‌బీ ట్రాన్సనేషనల్ సైబర్ స్లేవరీ, ఆగ్నేయాసియాలో వ్యవస్థీకృత నేరాలు' పేరిట విడుదలైన ఈ నివేదిక పలు విషయాలను వివరించింది. వ్యవస్థీకృత నేరగాళ్ల ముఠా ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని.. యువతీ యువకులను ఉద్యోగా ల పేరిట ఆకర్షించింది. నమ్మి వెళ్లినవారితో బలవంతంగా సైబర్ నేరాలను చేయించడం ఈ ముఠా ప్రధాన లక్ష్యం. ఈ ముఠా ప్రధానంగా కాంబోడియా, లావోసలను కేంద్రంగా చేసుకుని పనిచేస్తున్నట్టు నివేదిక పేర్కొంది. భారత్, నేపాల్, బంగ్లాదేశ్‌లకు చెంది న యువతను అత్యధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు ఇస్తామంటూ ఆకర్షించింది.

సైబర్ నేరగాళ్ల ముఠాలు.. సామాజిక మాధ్యమాలను, జాబ్ పోర్టల్లను వేదికలుగా చేసుకుని తమ పన్నాగాలను అమలు చేస్తున్నాయి. ఫేస్‌బుక్, టెలిగ్రామ్, వాట్సాపలలో ఉద్యోగాలకు సంబంధించి నకిలీ ప్రకటనలు గుప్పిస్తాయి. భారీ వేతనాలంటూ ఆకర్షణీయమైన ప్రకటనలతో యువతను ఆకట్టుకున్నాయి. వినియోగదారుల సేవలు, క్రిప్టో కరెన్సీ వాణిజ్యం వంటి ఉద్యోగాలే మీరు చేయాల్సిందని నమ్మబలుకుతాయి. అంతేకాదు.. ఈ ముఠా 20 నుంచి 39 ఏళ్ల వయసున్న వారినే లక్ష్యంగా చేసుకుని ప్రకటనలు గుప్పిస్తాయి. ఇలా ఈ ప్రకటనలకు ఆకర్షితులై.. భారత్ నుంచి వేలాది మంది యువతీ యువకులు ఈ ముఠాల బారినపడ్డారు. ఇక, ఇలా వెళ్లిన వారి నుంచి ముందుగా పాస్‌పోర్టు, గుర్తింపు కార్డులు, కీలకమైన పత్రాలను ముఠా సభ్యులు స్వాధీనం చేసుకుంటారు.అనంతరం.. వారిని రహస్య ప్రాంతాల్లో నిర్బంధిస్తారు. వారితో బలవంతంగా సైబర్ నేరాలు చేయిస్తారు. ఫిషింగ్ కుంభకోణాలు, క్రిప్టో కరెన్సీ మోసా లు, నకిలీ రుణ యాప్‌ల ద్వారా ప్రజలను మోసం చేయిస్తారు. ఈ ముఠాల వెనుక.. నేరాలకు పాల్పడే అనేక సంస్థలు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. వీటిలో అత్యంత కరడుగట్టిన నేర ముఠాలుగా పేరు న్న జిన్ బీ గ్రూప్, ది కింగ్స్ రోమన్స్ గ్రూప్, ది ప్రిన్స్ గ్రూప్ ఉన్నట్టు తెలిపింది. ఇవన్నీ ఆగ్నేయాసియా నుంచే తన కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు నివేదిక వెల్లడించింది. బాధితుల్లో ఎక్కువ మంది ఈ గ్రూపుల్లోనే బలవంతపు బానిసలుగా ఉన్నారని తెలిపింది. ఎక్కువ మంది భారతీయులు విజిటర్స్ వీసాపై థాయ్‌లాండ్, కాంబోడియా, లావోస్, వియత్నాంలకు వెళ్లారని.. ఇప్పటి వరకు తిరిగి రాలేదని పేర్కొంది.

**ప్రత్యక్ష నరకం!**

సైబర్ ముఠాల బారిన చిక్కుకున్న వారు బానిసలుగా బతకాల్సిందేనని నివేదిక తెలిపింది. ఏమాత్రం వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానం కలిగినా.. భౌతిక దాడులతో పాటు ప్రత్య క్ష నరకం ఎలా ఉంటుందో రుచిచూపిస్తారు. రక్తాలు కారేలా కొట్టడంతోపాటు, కాళ్లు, చేతులు కూడా విరగ్గొట్టేస్తారు. రోజుల తరబడి తిండి, నీరు లేకుండా చేసి దారిలోకి తెచ్చుకుంటారు. వీరిపై ముఠా సభ్యుల నిరంతర పర్యవేక్షణ కూడా ఉంటుంది. అంతేకాదు.. రోజువారీ కుంభకోణాలు, మోసాలకు సంబంధించి లక్ష్యాలు విధిస్తారు. వాటిని సాధించకపోతే తీవ్రంగా హింసిస్తారు. ఆర్థిక మోసాలను ఎన్ని రూపాల్లో చే యొచ్చో అన్నీ చేయిస్తారు. యువతులతో అర్ధనగ్నం గా ఫోన్లు చేయించి వలపు వల విసిరేలా చేస్తారు.

4 నెలల్లో రూ.1750 కోట్ల మోసం

ఈ ఏడాది తొలి నాలుగు మాసాల్లో సైబర్ నేరాల బారిన పడిన భారతీయులు రూ.1,750 కోట్లకు పైగా మోస పోయారని నివేదిక వెల్లడించింది. ఇదంతా ఆగ్నేయాసియా సైబర్ ముఠా పనేనని పేర్కొంది. అదేవిధంగా అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలలోనూ బాధితులు భారీ సంఖ్యలోనే ఉన్నారని తెలిపింది.

సైబర్ నేరగాళ్ల ముఠాలను అరికట్టేందుకు భారత్ సహా అంతర్జాతీయ సమాజం స్పందించాలని 'వెబ్ ఆఫ్ డిసీట్‌బీ ట్రాన్సనేషనల్ సైబర్ స్లేవరీ, ఆగ్నేయాసియాలో వ్యవస్థీకృత నేరాలు' నివేదిక కోరింది. సమగ్రమైన చర్యలకు దిగాలని సూచించింది. దీనిలో భాగంగా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేయాలని, సరిహద్దుల వద్ద నియంత్రణలను పెంచాలని ప్రభుత్వాలను కోరింది. నకిలీ ఉద్యోగ ప్రకటనలను తొలగించేలా టెక్ కంపెనీలను అప్రమత్తం చేయాలని సూచించింది.

## రాగానే ఆస్పత్రిలో చేరిన ఆస్ట్రోనాట్... ముగ్గురు ఓకే, నాలుగో వ్యక్తికి ఏమైంది?



**న్యూఢిల్లీ- నవభూమి:**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐ.ఎస్.ఎస్.) లో సుమారు ఎనిమిది నెలల పాటు (233 రోజులు) విధులు నిర్వహించిన నలుగురు వ్యోమగాములు భూమికి తిరిగివచ్చారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐ.ఎస్.ఎస్.) లో సుమారు ఎనిమిది నెలల పాటు (233 రోజులు) విధులు నిర్వహించిన నలుగురు వ్యోమగాములు భూమికి తిరిగివచ్చారు. స్పేస్ ఎక్స్ సంస్థకు చెందిన వ్యోమనౌకలో వారంతా అమెరికాలోని ఫ్లోరిడా తీరానికి చేరువలో శుక్రవారం దిగారని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) తెలిపింది. మార్చి 4 - 2024న ప్రయోగించబడిన క్ర్యూ-8లో అమెరికాకు చెందిన మాథ్యూ డోమ్నిక్, మైఖేల్ బారట్, జీనట్ ఎప్స్, రష్యాకు చెందిన అలెగ్జాండర్ గ్రెంబికిన్ ఉన్నారు. వీరికి వైద్య పరీక్షలు అందాయాని నాసా తెలిపింది. అయినప్పటికీ అదనపు పరీక్ష కోసం ఆసుపత్రిలో ఉన్నారని చెబుతున్నారు. సుబ్బారెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ షర్మిల! అవును... ఎండీవర్ అని పేరు పెట్టబడిన క్ర్యూ డ్రాగన్ వ్యోమనౌకలో ప్రయోగాలు చేసిన నలుగురు వ్యోమగాములు భూమికి తిరిగి వచ్చారు. వారు ముఖ్యంగా మెదడు, ఆర్గనాయిడ్స్, మొక్కల పెరుగుదలపై మైక్రోగ్రావిటీ ప్రభావలను అధ్యయనం చేశారు. అయితే ఈ నలుగురిలో ఒకరు అరుదైన వైద్య సమస్యను ఎదుర్కొంటున్నారనే ప్రచారం మొదలైంది. అయితే వ్యక్తిగత గోప్యతలో భాగంగా అతని వివరాలు వెల్లడించలేదు. అతనిని పెన్సకోలా ఆస్పత్రికి తీసుకెళ్లారని తెలుస్తోంది. మిగిలిన ముగ్గురు వ్యోమగాములూ హెల్త్ ఇష్యూస్ క్లియర్ చేయబడి.. హ్యూస్టన్ లోని నాసా స్పేస్ సెంటర్ కు తిరిగి వచ్చినట్లు చెబుతున్నారు. %ూశ్రీంశీ =ఖుం% - ఏపీ రాజకీయాలు ఎటు పోతున్నాయ్..! ఇదే సమయంలో... ఐ.ఎస్.ఎస్. ఉన్నంత కాలం క్రూ-8 వ్యోమగాములు మానవ ఆరోగ్యం, మెటీరియల్ సైన్స్, వ్యవసాయంతో సహా వివిధ రంగాలలో 200 కంటే ఎక్కువ ప్రయోగాలు చేశారని చెబుతున్నారు. భవిష్యత్తులో సుదీర్ఘ కాల అంతరిక్ష యాత్రలకు అవసరమైన జ్ఞానన్ని చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకున్నారు! వాస్తవానికి రెండు నెలల కిందటే ఈ నలుగురు వ్యోమగాములూ భూమికి రావాల్సింది. అయితే... బోయింగ్ సంస్థకు చెందిన స్టార్ లైనర్ వ్యోమనౌకలో తలెత్తిన ఇబ్బందితో పాటు అట్లాంటిక్ మహాసముద్రంలో వచ్చిన మిల్టన్ తుఫాను కారణంగా వీరి తిరుగుప్రయాణం వాయిదా పడింది.

## పోటీలో లేని ఆప్... 'ఇండియా' కూటమి అభ్యర్థులకు కేజ్రీవాల్ ప్రచారం



**ముంబై-నవభూమి:**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ "ఆమ్ ఆద్మీ పార్టీ" కీలక నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో 'ఇండియా కూటమి' అభ్యర్థుల తరఫున ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. ఆప్ కార్యకర్తలు ఉన్న చోట్ల, ఎలాంటి వివాదాలు లేనటువంటి ఎంవీఏ అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్ర ఎన్నికలకు 'ఆప్' దూరంగా ఉండగా, మహా వికాస్ అఘాడి తరఫున ప్రచారంలో కేజ్రీవాల్ పాల్గొంటారని పేర్కొన్నాయి.పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, మహారాష్ట్రలో ప్రచారానికి రావాల్సిందిగా శివసేన-యూబీటీ, ఎన్‌సీపీ-ఎస్‌పీ నేతలు అరవింద్ కేజ్రీవాల్‌ను ఇటీవల కోరారు. ఇందుకు సానుకూలంగా కేజ్రీవాల్ స్పందించారు. ఆప్ కార్యకర్తలు ఉన్న ప్రాంతాల్లోనూ, వివాద రహిత అభ్యర్థులు ఉన్న చోట్ల ప్రచారానికి ఆయన అంగీకరించారు. కేజ్రీవాల్‌తో పాటు పలువురు ఆప్ సీనియర్ నేతలు కూడా మహా వికాస్ అఘాడి తరఫున ప్రచారంలో పాల్గొంటారు. 288 మంది సభ్యుల జార?ండ్ అసెంబ్లీకి ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి.కాగా, అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న జార?ండ్‌లోనూ కేజ్రీవాల్ ప్రచారం సాగించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇండియా కూటమికి మరింత బలం చేకూర్చే అర్బన్ సీట్లలో అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. జార్కండ్‌లో బీజేపీ కూటమి, జేఎంఎం కూటమి మధ్య పోటీ ఉంది. బీజేపీలో జార్కండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఏఐఎస్‌యూ), జనతాదళ్ (యూనైటెడ్), లోక్ జన్‌శక్తి పార్టీ (ఎల్‌జేపీ) భాగస్వామ్య పార్టీలుగా ఉన్నాయి. మరోవైపు జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం)లో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ భాగస్వాములుగా ఉన్నాయి. నవంబర్ 13, నవంబర్ 20 తేదీల్లో రెండు విడతలుగా జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి.

## కాల్షియ, విటమిన్ డీ3 మాత్రలు వాడుతున్నారా?... ఒక్క నిమిషం!



**న్యూఢిల్లీ- నవభూమి:**సాధారణంగా ఏ చిన్న అనారోగ్యం వచ్చినా, ఇంతమాత్రం దానికే డాక్టర్ ను సంప్రదించాల్సిన అవసరం లేదు అని భావించిన చాలా మంది మెడికల్ షాపుకు వెళ్లి మాత్రలు తెచ్చుకుని వేసుకుంటుంటారు. అయితే.. వాటిలో నాణ్యత పరీక్షలో విఫలమైన మాత్రలు ఏమైనా ఉన్నాయా అని చెక్ చేసుకునే అవకాశం ఉండకపోవచ్చు.ఇక ఇటీవల కాలంలో నకిలీ మందులు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేని మందులకు సంబంధించిన వార్తలు తరచూ కనిపిస్తున్నాయి ఈ సమయంలో తాజాగా సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీ.డీ.ఎస్.సీ.వో) సెప్టెంబర్ నెలలో తన నెలవారీ నివేదికను ప్రచురించింది. ఈ సందర్భంగా సంచలన విషయాలు వెల్లడించింది. అవును... సీడీఎస్సీవో సెప్టెంబర్ నెలకు సంబంధించిన తన నెలవారీ నివేదికను ప్రచురించింది. ఇందులో భాగంగా... మొత్తం 3,000 ఔషదాలలో అవసరమైన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేని 49 ఔషద ఉత్పత్తులను గుర్తించినట్లు తెలిపింది. నకిలీ కంపెనీలు తయారు చేసిన నాలుగు మందులను ఫ్లాగ్ చేసింది. ప్రధానంగా లైఫ్ మ్యాక్స్ క్యాన్సర్ ల్యాబొరేటరీస్ తయారు చేసిన కాల్షియం 500 ఎంజీ, విటమిన్ డీ3 మాత్రలు నాణ్యత పరీక్షలో విఫలమైన మందులలో ఉన్నట్లు వెల్లడించింది. ఈ సమయంలో ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా.. బ్యాచ్ ల వారిగా ప్రామాణికం కాని మందులను రీకాల్ చేసింది! ఈ సందర్భంగా స్పందించిన సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ చీఫ్ రాజీవ్ సింగ్ రఘువంశీ... ఫ్లాగ్ చేయబడిన ఉత్పత్తుల్లో రెయిన్ బో లైఫ్ సైసెన్స్ నుంచి డోంపెరిడోన్ మాత్రలు, హిందుస్థాన్ యాంటీబయాటిక్స్ ద్వారా మెట్రోనిడాజోల్ మాత్రలు, పుష్కర్ ఫార్మా ద్వారా ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు ఉన్నట్లు తెలిపారు!

## శంతను నాయుడికి రుణమాఫీ...
## రతన్ టాటా వీలునామాలో ఆసక్తికర విషయాలు!



**న్యూఢిల్లీ- నవభూమి:**ప్రముఖ దివంగత పారిశ్రామిక దిగ్గజం, భారతరత్నం, పరోపకారి రతన్ టాటా రాసిన వీలునామా ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మానవతామూర్తిగా, జంతు ప్రేమికుడిగా ఆయన ప్రపంచస్థాయిలో ఖ్యాతి సంపాదించారు. ఈ సమయంలో ఆయన రాసిన వీలునామాకు సంబంధించి ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నెల 9వ తేదీనా ముంబై లోని ఓ ఆసుపత్రిలో 86 ఏళ్ల వయసులో రతన్ టాటా మరణించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో... బ్రతికి ఉన్నంత కాలం పరోపకారానికి పెద్ద పీట వేసుకుంటూ గడిపిన ఆయన.. తన మరణానంతరం అమలులోకి వచ్చే వీలునామాలోనూ దాతృత్వానికి నిదర్శనంగా నిలిచారు. ! ఇందులో భాగంగా... తన మారణానంతరం రూ.10వేల కోట్లకు పైగా ఆస్తులను పంచినట్లు తెలుస్తోంది. నివేదికల ప్రకారం... పెంపుడు శునకం జర్మన్ షెపర్డ్ "టిటో" కొసం కొంత వాటాను కేటాయించారు రతన్ టాటా! ఈ శునకం యొక్క జీవితకాల సంరక్షణ కోసం ఆ వాటాను కేటాయించినట్లు చెబుతున్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం... రతన్ టాటా చిరకాల కుక్ రాజన్ షా.. టిటో బాధ్యతలు చూసుకుంటారు. ఇదే సమయంలో... టాటా ఫౌండేషన్, తన సోదరుడు జిమ్మీ టాటా, సవతి సోదరీమణులు షిరీన్, జీనా జీజాభోయ్ లతోపాటు హౌస్ సిబ్బంది, ఇతరులకు ఆస్తులను కేటాయించినట్లు చెబుతున్నారు. శంతను నాయుడికి రుణమాఫీ! తన ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ సంతను నాయుడు గురించి కూడా తన వీలునామాలో పేర్కొన్నారు రతన్ టాటా. శంతను నాయుడు స్టార్టప్ "ఫుడ్ ఫెలోస్"లో రతన్ జీ వాటా ఇప్పుడు లిక్విడ్ అయ్యింది. ఇదే సమయంలో... శంతను నాయుడు విదేశాల్లో చదువుకోసం ఇచ్చిన రుణాన్ని కూడా రతన్ టాటా మాఫీ చేశారు. ఈ సమయంలో... రతన్ టాటా అంతిమ కోరికలను నెరవేర్చేందుకు ఆయన సవతి సోదరీమణులు షిరీన్, డీన్నా జెజీబోయ్, దీర్ఘకాల సహచరుడు మెహ్లీ మిస్త్రీ లతోపాటు న్యాయవాది డారియస్ ఖంబటను కార్యనిర్వాహకులుగా నియమించారు. సైరస్ మిస్త్రీకి సోదరుడు అయిన మెహ్లీ మిస్త్రీ.. రతన్ టాటాకు నమ్మకస్తుడిగా ఉండేవారు!

## బాంబూ'చోళ్లు ఎవరు?..మరో 25కు పైగా సర్వీసులకు బెదిరింపులు

**న్యూఢిల్లీ- నవభూమి:** దేశంలో విమాన సర్వీసులకు బాంబు బెదిరింపులు ఆగడం లేదు. రోజూ ఇలాంటి హెచ్చరికలు వస్తుండడం అధికారవర్గాల్లో అయోమయం సృష్టిస్తోంది. శుక్రవారం వివిధ సంస్థలకు చెందిన 25కుపైగా సర్వీసులకు బెదిరింపులు వచ్చాయి. వీటిలో ఇండిగో 8, విస్తారా 7, స్పైస్‌జెట్, ఎయిర్ ఇండియాలకు చెందిన 6 సర్వీసులున్నాయి. ఢిల్లీ, ముంబై నుంచి తుర్కియే రాజధాని ఇస్తాంబుల్ వెళ్లే విమానాలూ ప్రభావితమయ్యాయి. మొదటి బెదిరింపు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరే విమానానికి వచ్చింది. తర్వాత ముంబై, చెన్నై వంతు. కాగా, హైదరాబాద్ శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విమానాశ్రయం నుంచి పంజాబ్‌లోని చండీగఢ్ వెళ్తున్న ఇండిగో సర్వీసుకూ ఈ బెడద తప్పలేదు. పోలీసులు తెలిపినదాని ప్రకారం.. ఉదయం 10.50గంటలకు చండీగఢ్ వెళ్లే విమానంలో బాంబు పెట్టామని ట్వీట్ వచ్చింది. సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది బాంబు, డాగ్‌స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు.

ఎలాంటి బాంబులేదని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాల్‌రాజు తెలిపారు. బాంబు బెదిరింపులపై శంషాబాద్ విమానాశ్రయంలో జనవరి నుంచి 11 కేసులు నమోదయ్యాయి. కాగా, దేశంలో 11 రోజుల్లో బెదిరింపులు వచ్చిన సర్వీసుల సంఖ్య 275 దాటింది. గత 24 గంటల్లోనే వివిధ ఎయిర్‌లైన్స్‌కు సంబంధించి 70పైగా విమానాలకు హెచ్చరికలు అందాయి. వీటిలో ఎయిర్ ఇండియా, ఇండిగో, విస్తారాలవే 20 చొప్పున ఉన్నాయి. కాగా హెచ్చరికలు పంపుతున్నది ఎవరో నిఘా, భద్రతా వర్గాలు తెలుసుకోలేకపోయాయి. అయితే, కేంద్రం మల్టీ నేషనల్ టెక్నాలజీ సంస్థల సాయం కోరినట్లు సమాచారం.

## వలసలకు కెనడా కళ్లెం!



**న్యూఢిల్లీ- నవభూమి:**దేశంలోకి అనుమతించే వలసదారుల సంఖ్యను భారీగా తగ్గించినట్లు కెనడా ప్రకటించింది. దేశంలో జనాభా పెరుగుదలకు అడ్డుకట్ట వేయడంతోపాటు వలసలపై స్థానికుల్లో వ్యతిరేకత పెరుగుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. 2023-24 మధ్య కాలంలో కెనడా జనాభా 3.2శాతం పెరిగి 4.1 కోట్లకు చేరుకుంది. వలసదారుల సంఖ్య అనూహ్యంగా పెరగడమే దీనికి కారణంగా పేర్కొంది. వలసలపై ఆంక్షలను ప్రకటించిన ప్రధాని జస్టిన్ ట్రూడో మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో వలసదారుల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తామని ప్రకటిస్తున్నాం. ఈ నిర్ణయం వచ్చే రెండేళ్లలో జనాభా పెరుగుదలలో విరామానికి దోహదపడుతుంది' అన్నారు.ఆరోగ్య సంరక్షణ, గృహనిర్మాణం, సామాజిక సేవల్లో అవసరమైన పెట్టుబడులు పెట్టడానికి ప్రభుత్వానికి తగిన సమయం ఇవ్వడంతోపాటు భవిష్యత్తులో ఎక్కువ మందికి వసతి కల్పించడానికి కెనడా జనాభాను స్థిరీకరించాల్సిన అవసరం ఉంద న్నారు. కాగా 2025, 2026 సంవత్సరాల్లో 5లక్షల మంది చొప్పున దేశంలో కొత్తగా శాశ్వత నివాసానికి అనుమతించాలని కెనడా ఇమ్మిగ్రేషన్ శాఖ గతంలో ప్రణాళికలు సిద్ధంచేసింది.అయితే ప్రస్తుతం ఆ లక్ష్యాలను వచ్చే ఏడాది 3,95,000కు, 2026లో 3,80,000కు, 2027లో 3,65,000గా నిర్ణయించారు. ఇటీవల వలస వచ్చిన ప్రతి ఐదుగురిలో ఒకరు భారత్ నుంచి వచ్చారని స్టాటిస్టిక్స్ ఏజెన్సీ తెలిపింది. కాగా ఉన్నత విద్యను అభ్యసించడానికి కెనడా వెళ్లే విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని భారత దౌత్యవేత్త సంజయ్ వర్మ హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కెనడా పంపేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారు.

## కొనసాగుతున్న 'డంకీ'!

**న్యూఢిల్లీ- నవభూమి:** ఆ మధ్య వచ్చిన డంకీ సినిమా.. ఉపాధి కోసం బ్రిటన్‌లోకి అనధికారికంగా ప్రవేశించటానికి నిరుపేద భారతీయులు పడే బాధలను కళ్లకు కట్టింది. తీవ్రమైన అవమానాలు, సవాళ్లు, ఆటంకాలు, మార్గమధ్యంలోనే ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితులు ఉన్నా కూడా.. కూటి కోసం కోటి కష్టాలకు ఎదురీదుతూ విదేశాలకు అక్రమంగా వెళ్తున్న వారి సంఖ్య ఏమాత్రం తగ్గటం లేదు (ఈ చట్టవిరుద్ధ ప్రయాణమార్గాన్ని డంకీ ఫ్లైట్ అని వ్యవహరిస్తుంటారు). ఈ ఏడాది ఈ విధంగా అమెరికాలోకి ప్రవేశించటానికి ప్రయత్నించి అరెస్టయిన భారతీయుల వివరాలను 'అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్' తాజాగా వెల్లడించింది. 2023 అక్టోబరు 1 - 2024 సెప్టెంబరు 30 మధ్యకాలంలో (అమెరికా ఆర్థిక సంవత్సరం-2024లో) మెక్సికో, కెనడా సరిహద్దుల నుంచి అమెరికాలోకి అనధికారికంగా ప్రవేశించటానికి యత్నించి 29 లక్షల మంది దొరికిపోయారని ఈ వివరాలు తెలిపాయి.అరెస్టయిన వారిలో 90,415 మంది భారతీయులు కాగా.. వీరిలో దాదాపు సగం మంది గుజరాతీలే ఉండటం గమనార్హం. సగటున ప్రతీ గంటకు పది మంది భారతీయులు అమెరికాలోకి ప్రవేశించటానికి ప్రయత్నించి అధికారులకు దొరికిపోతున్నారు. ఎక్కువగా అమెరికా-కెనడా సరిహద్దు వద్దే అరెస్టవుతున్నారు. ఈ ఏడాది ఆ సరిహద్దు వద్ద 43,764 మంది దొరికిపోయారు.

## 7 సెకన్ల వ్యవధిలో 5 సార్లు నమస్కారాలు



**జైపూం-నవభూమి:**ఓ రాజకీయ నాయకునికి యువ ఐఏఎస్ అధికారిణి ఏడు సెకన్ల వ్యవధిలో అయిదు సార్లు నమస్కారం చేయడం చర్చనీయాంశంగా మారింది. రాజస్థాన్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సతీష్ పునియా ఎస్‌వీయూలో దిగగానే బర్మేర్ జిల్లా కలెక్టర్ టీనా దాబి తలవంచి వెంటవెంటనే నమస్కారం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 'నవో బర్మేర్' పేరుతో జిల్లాలో ఆధునిక పద్ధతుల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతూ టీనా పేరు తెచ్చుకోవడం గమనార్హం.సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పునియా కారు దిగుతుండగానే ఆమె చేతులు జోడించి ఆయనకు నమస్కరించారు. ఆయన ఇంకా ఫోన్‌లో మాట్లాడుతుండగానే ఆమె తలవంచి నమస్కారాలు చేశారు. 'థ్యాంక్యూ! బాగా పనిచేస్తున్నారు. పారిశుధ్య పనులు చేయిస్తున్నారు. చెత్తకుండీలు ఏర్పాటు చేస్తున్నారు' అంటూ కొనియాడారు. ఈ వీడియో వైరల్‌గా మారడంతో నాయకుల పట్ల ఇంత విధేయత ప్రదర్శించాల్సిన అసవరం ఉందా అన్న చర్చ నడుస్తోంది.

నవచిత్ర



## జయం రవితో నిశ్చితార్థం.. క్లారిటీ ఇచ్చిన ప్రియాంక మోహన్



తమిళ నటుడు జయం రవి ఇటీవల తన భార్య ఆర్తితో విడాకులు తీసుకుబోతున్నట్లు సంచలన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే ఆర్తి మరో ప్రకటన విడుదల చేస్తూ.. తనకు అసలు విడాకుల సంగతి తెలియదంటూ నేను డివోర్స్ ఇవ్వలేనంటూ ఆర్తి ప్రకటించింది. దీంతో ఈ వివాదం కొన్ని రోజులుగా తమిళ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలావుంటే నటి ప్రియాంక మోహన్, జయం రవి నిశ్చితార్థం చేసుకున్నట్లు సామాజిక మాధ్యమాలలో ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇద్దరు దండలతో కలిసి ఉన్న ఫొటోలు బయటికి రావడంతో పెళ్లి చేసుకోబోతున్నారా అంటూ వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ వార్తలపై ప్రియాంక స్పందించింది. మేము ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాం అంటూ వస్తున్న వార్తలు అబద్ధం అని అందులో ఎంతమాత్రమూ నిజం లేదని తేల్చి చెప్పారు. ఆ వార్తలు తనను షాక్‌కు గురిచేశాయని చెప్పారు. తామిద్దరం 'బ్రదర్' సినిమా కోసం కలిసి పనిచేశామని, ఆ సినిమా ప్రమోషన్‌లో భాగంగా చిత్ర బృందం ఈ ఫొటోను రిలీజ్ చేసినట్లు తెలిపారు. దీంతో ఈ వార్తలకు చెక్ పెట్టినట్లు అయ్యింది. ప్రియాంక మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం బ్రదర్. నేనే అంబానీ ఫేమ్ ఏం రాజేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల



టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకుంది. 'ఏమాయ చేశావే' చిత్రంతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన సామ్.. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఇక తొలి చిత్రంలో స్క్రీన్ షేర్ చేసుకున్న అక్కినేని నాగచైతన్యతో ప్రేమలో పడి వివాహం కూడా చేసుకుంది. అయితే, క్యూట్ కపుల్స్‌గా పేరు తెచ్చుకున్న ఈ జంట నాలుగేళ్లకే తమ వివాహ బంధానికి స్వస్తి చెప్పేశారు. ప్రస్తుతం ఎవరి లైఫ్‌లో వారు బిజీ అయిపోయారు.అయితే, నాగచైతన్య మాత్రం సామ్‌తో విడిపోయిన తర్వాత రెండో పెళ్లికి సిద్ధమయ్యారు. మరో నటి శోభితతో ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నాడు. మరికొన్ని రోజుల్లో వివాహం కూడా చేసుకోబోతున్నారు. సమంత మాత్రం చైతూతో విడాకుల తర్వాత ఒంటరిగానే ఉంటోంది. ఇక పలు అనారోగ్య సమస్యల కారణంగా ఏడాదికాలంగా సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం మళ్లీ ప్రొఫెషనల్ లైఫ్‌లో బిజీ అవుతోంది. తాను నటించిన 'సిటాడెల్: హనీ బన్నీ'

## ప్రేమ వివాహం చేసుకున్నాను.. కానీ,...
## రెండో పెళ్లిపై సమంత షాకింగ్ కామెంట్స్

సిరీస్‌తో ప్రేక్షకులన పలకరించేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఈ సందర్భంగా సామ్‌కు ఓ విచిత్ర ప్రశ్న ఎదురైంది.రెండో పెళ్లి గురించి ఓ విలేకరు సామ్ ను ప్రశ్నించారు. దీనికి సమంత ఆసక్తికరంగా సమాధానం ఇచ్చారు. 'నేను ప్రేమించి వివాహం చేసుకున్నాను. కానీ ఇప్పుడు విడిపోయాను. ఇక జీవితంలో రెండో వివాహం గురించి నేను ఆలోచించడం లేదు. నాకు మరో వ్యక్తి తోడు అవసరం లేదు. ప్రస్తుతం లైఫ్‌లో హ్యాపీగానే ఉన్నాను' అంటూ చెప్పుకొచ్చింది. సామ్ కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్‌గా మారాయి. ఇవి చూసిన నెటిజన్లు సమంతను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.సమంత ప్రధాన పాత్రల్లో నటిస్తున్న స్పై యాక్షన్ సిరీస్ ' 'సిటాడెల్: హనీ బన్నీ' ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్ రాబోతుంది. ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వేదికగా నవంబర్ 7 నుంచి స్ట్రీమింగ్ కానుంది.

## జ్యోతిర్లింగాల సందర్శనలో కన్నప్ప టీం



మంచు విష్ణు కథానాయకుడిగా తెరకెక్కుతున్న భక్తిరస ప్రధాన చిత్రం 'కన్నప్ప'. ముఖేష్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా బృందం ద్వాదశ జ్యోతిర్లింగాల సందర్శనలో భాగంగా కేథార్ నాథ్, బద్రీనాథ్, రిషికేశ్‌లను సందర్శించింది. ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ 'పరమ శివుడి భక్తుడి కథతో 'కన్నప్ప' చిత్రాన్ని రూపొందిస్తున్నాం. సినిమా రిలీజ్‌కు ముందే మొత్తం పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విజువల్ వండర్‌గా ఆధ్యాత్మిక, భక్తి ప్రధాన అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం' అన్నారు. ఈ చిత్రంలో మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్, ప్రభాస్, శరత్‌కుమార్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది.

## బ్లాక్ అండ్ వైట్ మెరుపులో శ్రియ మురిపం!



సన్నజాజి సోయగం శ్రియా శరన్ ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ లో హైట్స్ ఎలివేషన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు డిజైనర్ లుక్ తో మంటలు రేపడం ఈ హాట్ గాళ్ ప్రత్యేకత. పెళ్లైనా..ఓ బిడ్డకు తల్లైనా బ్యూటీ విషయంలో అదే లెగస్సీని కంటున్యూ చేయడం ఈ భామకే చెల్లిందా? అనిపిస్తుంది. తాజాగా శ్రియ మరోసారి చీరందంలో మెరుపులా మురిపించింది. ఇదిగో ఇక్కడిలా బ్లాక్ అండ్ వైట్ షినింగ్ కాంబినేషన్ చీర ధరించింది. ఆ సారీపై మ్యాచింగ్ నలుపు రంగు రవికలో తనదైన మార్క్ క్లీవేజ్ బ్యూటీని హైలైట్ చేసింది. అమ్మడి మ్యాకప్ అలంకరణ ప్రతీది శ్రియని మరింత అందంగా తీర్చి దిద్దాయి. గులాబీ రంగు లిప్ స్టిక్..మ్యాచింగ్ ఐలైనర్..చెవు పోగులు..చేతికి ధరించిన గాజులు ప్రతీ యాక్స రసీస్ శ్రియ బ్యూటీని మరింత ఫోకస్ చేస్తున్నాయి. పాల నురుగుల శరీర సౌందర్యంతో బ్యూటీ ధగధగలా డిపోతుంది. వివిధ భంగిమల్లో కెమారికి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ పోటో నెట్టింట వైరల్ గా మారింది. ఈ మధ్య కాలంలో శ్రియ ఇలా కనిపించింది లేదు. ఎక్కువగా స్విమ్ షూట్ లోనే దర్శనమిస్తుంది. డిజైనర్ దుస్తులకు దూరంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో చీరందంలోనెటిజనుల్నిమరంత ఆకర్షిస్తుంది. దీంతో అభిమానులు తమదైన శైలి కామెంట్లతో హీటెక్కిస్తున్నారు. శ్రియ బ్యూటీని ఇలా మెయింటెన్ చేసినంత కాలం అమ్మడు సినిమాలు చేయకపోయినా పర్వాలేదు. సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉన్న నటి. నాటి జనరేషన్ నుంచి నేటి జనరేషన్ అభిమానుల్ని సంపాదించుకోవడం శ్రియకే చెల్లింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కెరీర్ పరంగా ఇప్పుడంత యాక్టివ్ గా సినిమాలు చేయలేదు. అలాగని ఇండస్ట్రీని విడిచి పెట్టలేదు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్తుంది.

## బిగ్గెస్ట్ రిలీజ్ ఇండియన్ మూవీగా 'పుష్ప-2' సరికొత్త రికార్డు.!



మరో 40 రోజుల్లో పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఎప్పుడెప్పుడా అని బన్నీ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఈ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్‌లో అదరగొడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అన్ని భాషల్లో కలిపి ప్రీ రిలీజ్ బిజినెస్ రూ.1000 కోట్లకు పైగా జరిగినట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం విడుదల పరంగా మరో రికార్డును నమోదు చేయబోతుంది.

ఈ సినిమా విడుదలకు సంబంధించి వరల్డ్ వైడ్‌గా ఆరు భాషల్లో కలిపి 11,500 స్క్రీన్స్‌లో విడుదల కాబోతున్నట్లు సమాచారం. దీంతో ఇంతకుముందు రాజమౌళి ఆర్‌ఆర్‌ఆర్ పేరిటా ఉన్న ఈ రికార్డు బద్దలవ్వనుంది. ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం 10200 లుకు పైగా స్క్రీన్స్‌లో విడుదల అయ్యింది. ఇప్పటివరకు ఇండియన్ సినిమాలలో బిగ్గెస్ట్ రిలీజ్ అయిన చిత్రం ఇదే. అయితే ఈ రికార్డును పుష్ప అధిగమించబోతుంది. ఓవర్సీస్‌లో 5000 వేల స్క్రీన్స్, ఇండియాలో 6500 స్క్రీన్స్‌లో కలిపి మొత్తం 11,500 స్క్రీన్స్‌లో పుష్ప 2 విడుదల కాబోతున్నట్లు సమాచారం.

## చాలా బాధ పడ్డాను.. ఆ వీడియోను ట్రోల్ చేసి నా ఆత్మాభిమానాన్ని దెబ్బతీయాలని చూశారు: సాయిపల్లవి



సాయిపల్లవి అనగానే.. సంప్రదాయ బద్ధమైన భారతీయ స్త్రీ గుర్తొస్తుంది. తను వేడుకల్లోనే కాదు, సినిమాల్లోనూ వేషధారణ విషయంలో ఎక్కడా పరిధులు దాటలేదు. సాయిపల్లవి నటించిన 'అమరన్' సినిమా ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో తన జీవితంలో ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నది సాయిపల్లవి. 'మెడిసన్ చేయడానికి జార్జియా వెళ్లి అక్కడ టాంగో డ్యాన్స్ నేర్చుకున్నా. ఆ డ్యాన్స్‌కి ప్రత్యేకమైన కాస్ట్యూమ్స్ ఉంటాయి. నాట్యధర్మానికి అనుగుణంగా అవి ధరించి చేస్తేనే ఆ నాట్యానికి అందం. అందుకే.. వాటిని ధరించక తప్పలేదు.అది కూడా నేను సౌకర్యంగా ఫీలయ్యాకే ఆ కాస్ట్యూమ్స్ ధరించా. స్టేజ్‌పై ప్రదర్శన కూడా ఇచ్చా. కొంతకాలానికి 'ప్రేమమ్'లో అవకాశం రావడం నటిగా బిజీ అయిపోవడం జరిగిపోయింది. కానీ ఉన్నట్టుండి జార్జియాలో నేను చేసిన టాంగో డ్యాన్స్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో ట్రోల్ అవ్వడం మొదలైంది. పైగా దాని కింద అసభ్యకరమైన కామెంట్లు. నిజంగా చాలా బాధ అనిపించింది.

## తెలుగు కుర్రాడు.. టీమ్ ఇండియా టెస్టు గడప తొక్కాడు..



హైదరాబాద్‌-నవభూమి: ఆడింది ఒక్క ఐపీఎల్ సీజన్ మాత్రమే.. కానీ అదరగొట్టాడు.. ఆడింది ఒక్క అంతర్జాతీయ టి20 సిరీస్ మాత్రమే.. కానీ, దుమ్మురేపాడు.. దీంతోనే టీమ్ ఇండియా టెస్టు గడప తొక్కనున్నాడు.

అంతా అనుకూలంగా జరిగితే మరొక్క నెలలో టెస్టు జట్ సభ్యుడు కానున్నాడు.. ఇదీ తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి సక్సెస్ స్టోరీ. బోర్డర్ –గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ కు ప్రకటించిన 18 మంది సభ్యుల జట్టులో నితీశ్ కు చోటు దక్కింది.బంగ్లాతో టి20 సిరీస్‌లో నితీశ్ ఏకంగా సెంచరీ కొట్టాడు. సిక్స్ లతో చెలరేగిన అతడు టి20ల్లో స్థానం సుస్థిరం చేసుకున్నాడనే అనుకోవాలి. అయితే, నితీశ్ 135 కిలోమీటర్ల వేగంతో బంతులేయగల పేసర్ కూడా. భారత జట్టుకు ఇప్పుడు కావాల్సింది ఇలాంటి ఆటగాడే. మరీ ముఖ్యంగా టెస్టుల్లో. పేస్ ఆల్ రౌండర్ గా రాణించే హార్దిక్ పాండ్యా టెస్టులు ఆడే పరిస్థితిలో లేదు. దీంతోనే నితీశ్ వైపు మొగ్గు చూపారు సెలక్టర్లు. అందులోనూ ఆస్ట్రేలియా పిచ్ లు పేస్ కు అనుకూలం. భారత జట్టులో ఫాస్ట్ బౌలర్లు ఉన్నప్పటికీ వీరెవరికీ సాధికారికంగా బ్యాటింగ్ చేయగల సత్తా లేదు. గతంలో శార్దూల్ ఠాకూర్ కు అవకాశాలు ఇచ్చినా అతడి బౌలింగ్ సాధారణమే. దీంతో టీమ్ మేనేజ్ మెంట్ నితీశ్ కుమార్ రెడ్డిపై నమ్మకం ఉంచింది. అయితే, నితీశ్ కు మంచి టాలెంట్ ఉందని.. పేస్ వేయగలడని.. నాణ్యమైన బ్యాటర్ అని కుంబ్లే కొనియాడాడు. కనీసం 15 ఓవర్లు బౌలింగ్, 7 లేదా 8వ స్థానంలో బ్యాటింగ్ కోసం నితీశ్ ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. పెద్దగా ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడకుండానే.. గణాంకాలు గొప్పగా ఏమీ లేకున్నా నితీశ్ టెస్టు సిరీస్ లో ఆడే అవకాశం ముంగిట ఉండడం గొప్పనే.నితీశ్ 21 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్ లు ఆడి 708 పరుగులు చేశాడు. బౌలింగ్‌లోనూ 55 వికెట్లు పడగొట్టాడు. అంతర్జా తీయ టీ20ల్లోకి ఇటీవలే అడుగుపెట్టిన నితీశ్ 90 పరుగులు చేసి.. మూడు వికెట్లు తీశాడు.

తెలుగు నేల నుంచి తొలిసారి..తెలుగు రాష్ట్రాల నుంచి అజహరుద్దీన్, లక్ష్మణ్, రాయుడు, విహారి, సిరాజ్, వెంకటపతిరాజు టీమ్ ఇండియాకు

## పుణే టెస్టులో చిత్తుగా ఓడిన టీమిండియా.. టెస్టు గద పోయినట్టేనా..?



హైదరాబాద్‌-నవభూమి: ముచ్చటగా మూడోసారి ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలనుకున్న భారత జట్టు కు ఘోర పరాభవం ఎదురైంది. సొంతగడ్డపై వరుసగా 18వ టెస్టు సిరీస్ విజయంతో జోరుమీదున్న టీమిండియా రికార్డుకు కివీస్ అడ్డుకట్ట వేసింది. బెంగళూరు టెస్టులో 46కే ఆలౌట్ అయిన టీమిండియా ఈసారి టర్నింగ్ పిచ్ మీద 156 పరుగులకే కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లోనైనా పోరాడి సిరీస్ సమం చేస్తుందనుకుంటే.. 245 పరుగులకే చాప చుట్టేసింది. స్వదేశంలో స్పిన్ ఉచ్చుతో ప్రత్యర్థులను బెంబేలెత్తించే భారత్.. ఈసారి అదే అస్త్రానికి తలవంచి సిరీస్‌ను న్యూజిలాండ్‌కు అప్పగించేసింది.ప్రధాన ఆటగాళ్లంతా విఫలమ య్యారు. మిచెల్ సాంట్నర్(6,/106) సంచలన బౌలింగ్‌తో న్యూజిలాండ్‌ను విజయం వాకిట నిలిపాడు. ఒంటరి పోరాటం చేసినా రవీంద్ర జడేజా(42) .. అజాజ్ పటేల్ ఓవర్లో భారీ షాట్ ఆడి బౌండరీ వద్ద సౌథీకి దొరికాడు. అంతే.. న్యూజిలాండ్ ఆటగాళ్లు సంబురాల్లో మునిగిపోయారు. దాంతో, మరో టెస్టు ఉండగానే కివీస్ సిరీస్ కైవసం చేసుకుంది.

నవక్రీడ

## ఇంగ్లండ్‌కు గర్వభంగం.. రెండో విజయంతో సిరీస్ పాకిస్థాన్ కైవసం



హైదరాబాద్‌-నవభూమి: సొంతగడ్డపై పాకిస్థాన్ జట్టు అద్భుతం చేసింది. బంగ్లాదేశ్‌పై రెండు టెస్టుల్లో ఓటమని దిగమింగి.. బజ్‌బాల్ ఆటతో చెలరేగిపోతున్న ఇంగ్లండ్ కు బ్రేకులు వేస్తూ చిరస్మరణీయ విజయం సాధించింది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ 147 పరుగుల తేడాతో ఓడినప్పటికీ అనూహ్యంగా పుంజుకొని సిరీస్ కైవసం చేసుకుంది. రావల్పిండి వేదికగా జరిగిన మూడో టెస్టులో స్పిన్ ద్వయం సాదిజ్ ఖాన్(6/128, 4/69) తన తడాఖా చూపించడంతో పాక్ 9 వికెట్ల తేడాతో విజయ ఢంకా మోగించింది. దాంతో, నిరుడు పాక్ పర్యటనలో సిరీస్ కొల్లగొట్టిన ఇంగ్లండ్ ఈసారి ఉత్త చేతులతోనే ఇంటికి వెళ్లనుంది.రావల్పిండి టెస్టులో తొలి రోజు నుంచే పట్టుబిగించిన పాకిస్థాన్ భారీ విజయం నమోదు చేసింది. ఇంగ్లండ్ బ్యాటర్లను ముప్పతిప్పలు పెడుతూ 2–1తో సిరీస్ కైవసం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో సాదిజ్ ఖాన్(6128), నొమన్ అలీ(388)లు తిప్పేయడంతో ఇంగ్లండ్ 267 పరుగులకే ఆలౌటయ్యింది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**